

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## ఎంపీలతో సీఎం చంద్రబాబు ప్రత్యేక భేటీ



**నెల్లూరు 22 ప్రభాతవార్త నెల్లూరు** పార్లమెంటు సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు శ్రీ నారా చంద్ర బాబునాయుడు కేంద్ర మంత్ర ులు, టిడిపి ఎంపీలతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఉండవల్లి లోని సీఎం చంద్రబాబు నివాసంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వివిధ అంశాలపై ఎంపీలకు దిశా నిర్దేశం చేశారు. త్వరలో పార్లమెంటు సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సభలో అనుసరించాల్సిన వ్యూహం, కేంద్రం నుంచి నిధులు రాబట్టే అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీలకు పలు సూచనలు అందించారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి భేటీ



**నెల్లూరు 22 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ తో కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ప్రశాంతి రెడ్డి జన్మదినం సందర్భంగా పవన్ కళ్యాణ్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే కోవూరు నియోజకవ ర్గానికి సంబంధించి వివిధ అంశాలను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లారు. పంచాయతీరాజ్ కు సంబంధించి గ్రామీణ రోడ్లు, ఉపాధి హామీ పనులు వంటి అంశాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. కోవూరు నియోజకవర్గం లోని గ్రామాలను అభివృద్ధి చేయడంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని పవన్ కళ్యాణ్ కి విన్నవించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## నారా లోకేష్‌ని కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు, నవంబర్ 22, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో ప్రజా పద్దుల కమిటీ(పీఏసీ) కమిటీ ఓటింగ్ అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌ను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలను లోకేష్‌కు వివరించారు.

## విద్యారంగ సమస్యలపై మండలిలో గళమెత్తిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



**నెల్లూరు,నవంబరు22 ప్రభాతవార్త-విద్య** రాష్ట్రంలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై తూరు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తన గళాన్ని శాసనమండలిలో శుక్రవారం వినిపించారు. గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాలల్లో పనిచేస్తున్న సుమారు 1600మంది కి పైగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారన్నారు. ఏ వ్యవస్థలో కూడా ఉపాధ్యాయులు అవుట్‌సోర్సింగ్‌లో లేరని, 2017లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హాయంలో గిరిజన సంక్షేమశాఖలోని వారిని అవుట్‌సోర్సింగ్‌లో తీసుకోవటం జరిగిందన్నారు. అవుట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న వారిని తక్షణం కాంట్రాక్టు పద్ధతిలోకి మార్చి ఎంటిఎస్ ఇవ్వటంతోపాటూ అందరికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అలాగే 2024లో ఈ టీచర్ల పోస్టులను ఖాళీలుగా చూపే ఆలోచన విరమించుకోవాలని మంత్రి తెలిపారు. అలాగే ప్రయివేట్ విద్యాసంస్థల్లో చదివే పేద విద్యార్థుల ఫీజు రీఎంబర్స్‌మెంట్ సమస్యపై మంత్రి క్లారిటీ ఇవ్వాలని ఎమ్మెల్సీ కోరారు. 2023-24 విద్యా సంవత్సరానికి ఇవ్వాల్సిన ఫీజు రీఎంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయ్యాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ఇచ్చిన విధంగా పిజీ విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్ అమలు చేయ్యాలన్నారు. ఇందుకు విద్యాశాఖమంత్రి స్పందిస్తూ వచ్చే ఏడాది నుండి దీనిని ప్రారంబిస్తామన్నారు. అలాగే పాత బకాయిలు సుమారు 3000 కోట్లు ఉన్నాయని వాటిని మూడు విడతల్లో చెల్లిస్తామన్నారు.

## నేతల ధాతృత్వాన్ని సిఎం సహాయనిధికి అందజేత



**వింజమూరు, నవంబర్ 22 ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గంలోని టిడిపి నేతలు, కార్యకర్తలు వరద బాధితుల సహాయార్థం అందించిన నగదును ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అందజేశారు. విజయవాడ వరదబాధితుల సహాయార్థం టిడిపి, జనసేన, బిజెపి నాయకులు అందించిన 20,03,600రూపాయలను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు చెక్కును అందజేశారు.

## ప్రతి విద్యార్థి ఉన్నతస్థాయికి చేరుకునేలా కలలు కనాలి




**కోవూరు నవంబర్ 22 ప్రభాతవార్త** ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలని జిల్లా ఎస్పి కృష్ణా కాంత్ సూచించారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజిలి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం డ్రగ్స్ వినియోగం దాని వల్ల కలిగే దుష్ఫలితాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులు మాదక ద్రవ్యాల జోలికి వెళ్ళరాదన్నారు. వీటి వినియోగం వలన విద్యార్థి యొక్క మానసిక ,శారీరక ఆరోగ్య స్థితి క్రమంగా క్షీణిస్తుందని అన్నారు. మత్తు పదార్థాలు వినియోగించిన ,అమ్మినా,కొన్నా, ఆ వ్యక్తిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. విద్యార్థులు ఇటువంటి వాటిపైన అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సైబర్ నేరాలలో బాధితులు కాకుండా వాటికి దూరంగా ఉండాలని అన్నారు. వాహనాలు నడిపే సమయంలో తప్పకుండా హెల్మట్ ధరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో రూరల్ డిఎస్‌పి జి.శ్రీనివాసరావు, కళాశాల కార్యదర్శి ఎస్ సుధాకర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ అఖిలేష్, పలుసూచనలు చేశారు. ఈకార్యక్రమంలో విభాగాదిపతులు , విద్యార్థులున్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, నవంబర్22, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శుక్రవారం సాయంత్రానికి 5000 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో70.913టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 400, ఎన్ఎఫ్‌సికి 700, పెన్నా డెల్టాకు 2250, కండలేరు వరద కాలువకు2100 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.611మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## గిరిజన సమస్యలపై ప్రత్యేక దృష్టి కలెక్టర్ ఓ. ఆనంద్





**కొడవలూరు (విడవలూరు), నవంబర్ 22, ప్రభాతవార్త** విడవలూరు, కొడవలూరు మండలాల ఎస్టి కాలనీలను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్టీలకు అవసరమైన ఆధార్, ఉపాధి హామీ ,గృహ నిర్మాణ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. ఆదివాసి దినోత్సవ కార్యక్రమంలో కొంతమంది ఎస్టి నాయకులు యానాదులు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చారు. గత రెండు మూడు నెలలుగా ఎస్ టి లకు ఆధార్ కార్డులు, బర్త్ సర్టిఫికెట్లు అందించే అంశాలను సమీక్ష చేస్తూ అధికారులకు ఆదేశిస్తున్నామని తెలిపారు. రెండు వేల మందికి ఆధార్ కార్డులు అందించాలని అనుకున్నామని అయితే అడ్డంకులు ఎదుర్కొంటూ ఇప్పటివరకు రెండు వందల మందికి ఇవ్వడం జరిగిందని తెలిపారు. అలాగే ఎస్టీ కుటుంబాలకు ఇళ్ల స్థలాల కేటాయింపు ఇళ్ళ నిర్మాణం చేపట్టడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆధార్ కార్డులు ఉన్న వారందరికీ జాబ్ కార్డులు అందించి ఉపాధి హామీ పనులు కల్పిస్తామన్నారు. ఉపాధి హామీ పనులపై ఆసక్తి ఉన్న పేద ఎస్టీలు ఉపాధి పనులకు వెళ్లాలని వంద రోజులు పనులు పొందే అవకాశం ఉందని సూచించారు.ఆ ప్రకార వంద రోజులలో సుమారు 20 వేల వరకు ఆదాయం వస్తుంది. ఎండిఓ లు, తాసిల్దార్లు వీఆర్వో గ్రామ కార్యదర్శి సమిష్టిగా ఎస్టీల సమస్యలు పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని సూచించారు. రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ అధికారులు వారికి అవసరమైన భూములు గుర్తించి ఇళ్ల నిర్మాణం చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ అధికారినికి ఆదేశించారు. ఐటిడిఏ అధికారులు, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో ఎస్టీల సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. జల జీవన్ మిషన్లో ప్రతి ఇంటికి రాబోయే ఒక సంవత్సరంలో కుళాయి కనెక్షన్ ఇస్తామన్నారు. ఎస్టీలలో అక్షరజ్ఞానం లేనివారు కనీసం చదవడం రాయడం నేర్చుకోవాలని కోరారు. పార్లపల్లి ఎస్టీ కాలనీలో వారి ఇళ్లకు వెళ్లి సమస్యలను తెలుసుకున్నామన్నారు. ఒకే ఇంటిలో రెండు మూడు కుటుంబాలు నివసిస్తున్నామని, తమ పిల్లలకు ఇళ్ల స్థలాలు ,ఇల్లు నిర్మించి ఇవ్వాలని, ఇల్లు ఎక్కడ ఇస్తే అక్కడికి పోతామని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన లేఔట్ లో ఖాళీలు ఉంటే గిరిజనులకు కేటాయించి ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చాలామందికి ఆధార్ కార్డులు, జాబ్ కార్డులు లేవని, స్మశాన వాటిక కావాలని కోరారు.ప్రభుత్వానికి చెందిన కొంత భూమి ఉందని అయితే ఆక్రమణలో ఉందని తెలపడంతో కలెక్టర్ ఆక్రమణ తొలగించి స్మశాన వాటికకు కేటాయించాలని సూచించారు. ఎస్టీ కాలనీలో సమస్యల పట్ల స్పందిస్తూ త్రాగునీటి సమస్య పరిష్కారానికి సత్వరమే సింటెక్స్ ట్యాంక్ ఏర్పాటు చేసి నీరు అందించాలని, కామన్ టాయిలెట్, వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నార్త్ రాజుపాలెం వినాయక ఎస్టీ కాలనీలో కూడా పర్యటించారు. తమకు త్రాగునీటి వసతి లేదని, కాలువ నీరు వాడుకుంటున్నారని ఉన్నారని తెలపడంతోరాజు పాలెం నుండి పైప్ లైన్ ఎక్స్టెండ్ చేసి ట్యాంక్ ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించామన్నారు. పిల్లలను అంగన్వాడికి ఉంటున్న గుడిసెల్లో విష పురుగులు వస్తున్నాయని, తమకు ఇల్లు నిర్మించే ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు. ఇళ్ల నిర్మాణంలో ఎస్టీల అభిప్రాయాలను తెలుసుకుని ఇళ్ల నిర్మాణం చేపట్టాలని పిడి హౌసింగ్ వేణుగోపాల్ ను సూచించారు. అనంతరం ఏ ఆర్ డి సంస్థ నేత బషీర్ గిరిజనుల సమస్యలను కలెక్టర్ కు వివరించి వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వంశీకృష్ణ, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, ఐటీడీఏ పీవో పరిమళ, గృహ నిర్మాణ సంస్థ డి ఈ వెంకటేశ్వరరావు, ఆయా మండల తహసీల్దార్లు కె.చంద్రశేఖర్, కె. స్ఫూర్తి రెడ్డి, ఎంపీడీవోలు సుబ్బారావు, నగేష్ కుమారి, మండల అధ్యక్షురాలు గాలి జ్యోతి, సర్పంచ్ సుప్రియ, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు తాత బాలకృష్ణ, రామిశెట్టి వెంకటేశ్వర్లు, తువ్వార ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.


## ప్రతి మండలంలో ప్రత్యేక కేంద్రం ఏర్పాటుకు చర్యలు




**నెల్లూరు అర్బన్, నవంబర్ 22, ప్రభాతవార్త:** శుక్రవారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో జిల్లా స్థాయి ధరల నియంత్రణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంపిక చేసిన కేంద్రాల్లో, రైతు బజార్లలో పామాయిల్ ప్యాకెట్‌ను 110 రూపాయిలకే వినియోగదారులకు అందించాలన్నారు. పారదర్శకత కోసం ఈ ధరలను సూచించే స్పష్టమైన బోర్డు ఉండేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం సరసమైన ధరలకు అందిస్తున్న నిత్యావసర సరుకులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరకు పామాయిల్ అమ్మకపోతే, అలాంటి వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం తయారుచేసిన ప్రత్యేక యాప్‌లో హోల్ సేల్ షాపుల్లోని నిల్వలను నమోదు చేయాలన్నారు. అదే విధంగా రైతు బజార్లలో నాణ్యమైన ఉల్లిపాయలు కిలో 35 రూపాయలకే అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా ధరల నియంత్రణ కమిటీ సమావేశంను తరచుగా నిర్వహించాలని నిర్ణయించామన్నారు. అలాగే ధరల నియంత్రణ సెల్ ను కొత్తగా ఏర్పాటు చేసామని, ప్రతిరోజూ ఒక హోల్ సేల్, ముగ్గురు రిటైల్ వ్యాపారస్తుల నుండి ధరల వివరాలు సేకరించి నివేదిక పంపాలన్నారు. ఈ సమావేశంలో డీఎస్ఓ వెంకటరమణ, మార్కెటింగ్ శాఖ ఏడి అనిత, పౌరసరఫరాల డి ఎం నరసింహారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, వివిధ ఆయిల్ వ్యాపారస్తులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి వారిని కూడా అరెస్టు చేయాలి మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి..

### వేదయపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు





**నెల్లూరు క్రైమ్, నవంబర్ 22, ప్రభాతవార్త:** టిడిపి నేతలపై అసభ్యకర పోస్టులు పెట్టారంటూ అరెస్టులతో అత్యుత్సాహం చూపిస్తున్న పోలీసులు సోషల్ మీడియా వేదికగా వైసిపి వారిపై అసభ్యకర పోస్టులు చేసిన వారిని కూడా అరెస్టు చేయాలని వైసిపి మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు తమ నాయకులు పై టిడిపి వారు పోస్టులను ప్రస్తావిస్తూ వేదయపాలెం పోలీసు లకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి అధికా రంలో ఉన్నప్పుడు సోషల్ మీడియాలో నారా లోకేష్ ఆధ్వర్యంలో టీడీపీకి చెందిన అనేకమంది అసభ్యకర పోస్టులు చేశారని కానీ తాము ఏనాడు ఎవరిని అరెస్టు చేయలేదని, రాష్ట్రంలో రాజ్యాంగం అమలు కావడం లేదని వైసీపీ వారికి ఒక న్యాయం టిడిపి వారికి మరో న్యాయంలా ఉందని వైసీపీ వారు పోస్టులు పెడితే వాటిని బూచిగా చూపించి అరెస్టులు చేస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. అదే సమయంలో టిడిపి వారు పోస్టు లు చేస్తే మాత్రం ఎక్కడా వారిని అరెస్టు చేయడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేక పోతుందని ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక పనులను ప్రశ్నిస్తే అరెస్టు చేసి వేధిస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. తాము అధికారంలో ఉన్నప్పుడే టిడిపి సోషల్ మీడియా వేదికగా పెట్టిన పోస్టులను ఆధారాలతో సహా నగరంలోని వేదాయపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, జడ్పి చైర్ పర్సన్ అరుణమ్మ, డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

### మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తత అవసరం
### రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్‌ను దరించాలి
### అవగాహన సదస్సుల్లో జిల్లాఎస్పీ కృష్ణకాంత్ వెల్లడి




**నెల్లూరు,నవంబరు22 ప్రభాతవార్త-విద్య** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ పేర్కొన్నారు. మహిళలపై జరుగున్న నేరాలు, వాటిని అరికట్టేల విదానాలు తదితర అంశాలపై నగరంలోని స్థానిక డికేడబ్ల్యూ కళాశాలలో అడిషనల్ ఎస్పీ సౌజన్య ఆధ్వర్యంలో అవగాహణ సదస్సును నిర్వహించగా స్థానిక గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో రూరల్ డిఎస్పీ బి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సదస్సు జరిగింది, అలాగే రోడ్డు నియమాలు, ప్రమాదల నివారణపై నగర డిఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నారాయణ కళాశాలలో అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతు విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటుచేసుకుని వాటిని సాధనకు కష్టపడాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి వారి ఆశలను పక్కన పెట్టి విద్యార్థుల ఇష్టాలను గౌరవిస్తూ చదవిస్తున్నారన్నారి వారికి చెడ్డపేరుతీసుకురాకుండా నడుచుకోవాలన్నారు. సమాజంలో మహిళలు , చిన్నారుల పట్ల జరుగుతున్న నేరాలను నియంత్రించేందకు ప్రతీ పౌరుడు పాటుపడాలన్నారు. బాల బాలికలు ప్రతి విషయాన్ని వారి తల్లిదండ్రులతో పంచుకోవాలని, తల్లి దండ్రుల కూడా విద్యార్థులతో సమయం గడపాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు, వారి వ్యవహార శైలి భినంగా ఉంటే దగ్గరలోని పోలీసుస్టేషన్‌కు తక్షణం తెలియజేయ్యాలన్నారు. యువతను పట్టి పీడిస్తున్న ప్రదాన సమస్యల మారకద్రవ్యాలని వీటి పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. గుట్కా, బంగాకు, మారకద్రవ్యాల వలన యువత జీవితాలు నాశనం అవుతున్నాయన్ని, విద్యార్థులు ఇటువంటి వాటికి బానిసలు కాకుండా ఉండాలన్నారు. డ్రగ్స్ రవాణా చేసినా, లేక అమ్మినా కఠిన శిక్షలు వేయటం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అందరూ విధిగాహెల్మెట్ వాడాలన్నారు. అందరూ విధిగా రోడ్డు నియమాలు పాటించినప్పుడే ప్రమాదాల నివారణ జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలను జరిగన సందర్బంలో బయపడకుండా బాధితులను ఆసుపత్రికి తీసుకువెల్లి వైద్య సదుపాయం అందేలా చేయ్యాలన్నారు. సైబర్ నేరాల పట్ల ఎంత అప్రమత్తంగా ఉంటే అంత మంచిదని తెలిపారు. మరిన్ని వివరాలకు 112కు కాల్ చేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బి డిఎస్పీ శ్రీనివాసరావు, రూరల్ డిఎస్పీ గట్టమనేని శ్రీనివాసరావు, ఉమెన్ పోలీస్ డిఎస్పీ రామారావు, తదితరలు పాల్గొన్నారు.

## వరుస దొంగతనాల కేసులను చేధించిన పోలీసులు

### ఇద్దరు పాత నేరస్తులు అరెస్టు.
### 110 గ్రాముల బంగారం, 90 గ్రాముల వెండి.
### ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం.
### డీఎస్పీ సీహెచ్‌వి సుబ్రహ్మణ్యం వెల్లడి.



**కందుకూరు, నవంబర్ 22, ప్రభాతవార్త** కందు కూరు నియోజకవర్గ పరిధిలోని వలేటివారిపాలెం మండలంలో ఇటీవల జరిగిన వరుస దొంగతనాల కేసును కందుకూరు పోలీసులు చేధించారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక డీఎస్పీ కార్యాలయం లో డీఎస్పీ సీహెచ్‌వి సుబ్రహ్మణ్యం విలేకర్ల సమావేశంలో పూర్తి వివరాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలేటివారిపాలెం మండలం అయ్యవారిపల్లి గ్రామంలో ఈనెల 7న మద్దులూరి ప్రభాకర్ ఇంటికి తాళం వేసిన సందర్భంలో తలుపు పగలగొట్టి బీరువాలో ఉన్న సుమారు 83 గ్రాముల బంగారం దొంగతనం చేసి వాహనంపై గుంటూరుకు చెందిన పాత నేరస్తులు చిల్లర సురేష్, కావలి బాలకృష్ణారెడ్డి నగర్‌కు చెందిన సయ్యద్ ఫయాజ్ వెళ్లారని అన్నారు. వీరు పాత నేరస్తులని పేర్కొన్నారు. అదే విధంగా జులై నెలలో వలేటివారిపాలెం మండల పరిధిలోని బడేవారిపాలెం గ్రామంలో పొడపాటి రమణమ్మ ఇంటికి తాళం వేసి ఉండగా తలుపులు పగలగొట్టి దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు. ఈ దొంగతనాలను ఛాలెంజ్‌గా తీసుకున్న జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశానుసారం గుడ్లూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.మంగారావు వేలేటి వారి పాలెం మండల ఎస్సై మదిరి నాయుడు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది శుక్రవారం ఇరువురు నిందితులు పామూరు రోడ్డు కూడలి వద్ద సంచరి స్తూ ఉండగా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేశారని తెలిపారు. భాగంగా దొంగలించబడిన 110 గ్రాముల బంగారు 900 గ్రాముల వెండి, ఒక ద్విచక్ర వాహనం స్వాధీన పరుచుకున్నట్లు న్యాయస్థానం ముందు హాజరు పరిచినట్లు డీఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా నిందితులను చాకచక్యం గా పట్టుకున్న వలేటివారిపాలెం ఎస్సై, కానిస్టేబుల్ జె.మునికృష్ణ, ఎన్.కిషోర్, కే.మహేంద్రలను అభినందించారు.

## యూటిఎప్ నూతన కార్యవర్గం ఎన్నిక



**చేజర్ల నవంబర్ 22 ప్రభాతవార్త** చేజర్లలలోని యుటిఎప్ కార్యాలయంలో శుక్రవారం నూతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కౌన్సిల్ సమావేశానికి పరిశీలకులుగా జిల్లా కార్యదర్శి ఎం.రవిబాబు, ఎన్నికల అదికారిగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాగినేని రమణయ్య, గౌరవాద్యక్షులుగా ఏ సుబ్రమణ్యం, సహాధ్యాక్షులుగా ఏ.వెంకటేశ్వర్లు, షేక్ షకిలా, కోశాధికారిగా ఎన్ బుజ్జయ్య, కార్యదర్శులుగా పి నరహరి, ఎస్‌కె.మస్తాన్‌బాషా, ఎన్ శంకర్ ,శ్రీరాములు, మాదవ్ ,పోలయ్య, ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో భాగంగా రిటైడ్ టీచర్ షేక్ మస్తాన్‌ను యుటిఎప్ శాఖ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి సన్మానించారు.

## యువత దేశానికి పట్టుకొమ్ములుగా నిలివాలి



**కలువాయి నవంబర్ 22 ప్రభాతవార్త** యువత దేశానికి పట్టుకొమ్మలుగా ఉండాలని మంచి ఆలోచనతో సమాజాభివృద్ధికి దోహదపడే విధంగా యువత ముందడుగు వేయాలని కలువాయి ఎస్ఐ సుమన్ సూచించారు. కలువాయిలోని ఉమామహేశ్వరి కళ్యాణ మండపంలో శుక్రవారం జిల్లా ఎస్‌పి కృష్ణ కాంత్ సూచనల మేరకు కలువాయి మండల పోలీసు వారి ఆద్వర్యంలో సాంఘిక రుగ్మతల నియంత్రణపై విద్యార్దులకు, తల్లిదండ్రులకు గ్రామస్తులకు, యువతకు అవగాహన కార్యక్రమాన్ని ఎస్ఐ సుమన్ నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి సుమన్ మాట్లాడుతు డ్రగ్స్ వాడడం వల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలు ఆరోగ్య సమస్యలను గురించి యువతకు తెలియజేశారు. అదే విధంగా ఎక్కువ మంది యువత సరదాగా మొదలు పెట్టిన మత్తు పదార్దాలకు వ్యసనంగా మారి వారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. అదే విధంగా యువత ఏ మార్గాలను ఎంచుకుంటే జీవితంలో ముందుకు సాగుతారో వీటితోపాటు యాంటి డ్రగ్స్ యాంటి ర్యాగింగ్, తదితర అంశాలపై హితబోధ చేశారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే చక్కని నడవడికతో విద్యను అభ్యసించి త ద్వారా ఉన్నత స్థాయిని ఎంచుకోవాలని వీటిపై అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని వారినుద్దేశించి ఆయన మాట్లాడారు. ఎంఈఒ జి.శేషగిరి రావు ,కలువాయి జడ్‌పి హైస్కూల్ హెచ్‌ఎం అబ్బాస్ అలీ, ఆర్‌ఐ తిరుమలరావు, అటవీ అధికారి నాగులు, విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు ఏ మల్లికార్జునయ్య, పోలీసు సిబ్బంది మహిళా పోలీసులు, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పేద విద్యార్దల చదువు కోసం ఆర్దిక సహాయం



**చేజర్ల నవంబర్ 22 ప్రభాతవార్త** చేజర్ల మండలం యుటిఎప్ శాఖ ఆద్వర్యంలో పేద విద్యార్దిని చదువు ఆగిపోయే పరిస్థితి రాకుండా శుక్రవారం ఆర్దిక సాయం అందజేశారు. మండల యూటిఎప్ బృందం కలిసి ఆ పేద విద్యార్థికి సహాయం అందించారు. మడప ల్లికి చెందిన పేద విద్యార్దిని చీకటి స్వర్ణ గురించి తండ్రి 4 సంవత్సరాల క్రితం మృతి చెందగా తల్లి కూలీ పనిచేసి ఆ అమ్మాయిని నెల్లూరు రత్నం కాలేజిలో డాక్టర్ ఆప్ ఫార్మసి చదివిస్తోంది. కొంత వరకు స్కాలర్ షిప్ వస్తుంది. సామాజిక స్పృహతో శుక్రవారం స్వర్ణోత్సవాల సందర్బంగా చేజర్ల మండల శాఖ ఆద్వర్యంలో ఎంఇఒ మస్తానయ్య ,ప్రధానోపాధ్యాయులు హైమావతి ,రమేష్, యుటిఎప్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవిబాబు, యూటిఎప్ జిల్లా ప్రధాన కార్యదర్శి చలపతి శర్మ, జిల్లా కార్యదర్శి రవిబాబు, యుటిఎప్ మిత్రులు రమణయ్య, బుజ్జయ్య, సుబ్రహ్మణ్యం, నరహరి వెంకటకృష్ణ, వెంకటేశ్వర్లు, ద్వార చీకటి స్వర్ణకి 30 వేలు రూపాయాలు ఆర్దిక సహాయం అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వాడే వారిలో మార్పు కోసం కృషి



**నెల్లూరు, నవంబర్ 22, ప్రభాతవార్త-వైద్యం** జిల్లాలో ప్రమాదకరమైన ప్రవర్తన కలిగిన మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వారిలో ఎంఎస్‌ఎం ట్రాన్స్ జెండర్స్, సెక్స్ వర్కర్స్ మార్పు తెచ్చేందుకు స్వచ్ఛంద సంస్థలతో కలిసి వైద్య శాఖ అధికారులు కృషి చేయాలని డీఎంహెచ్ఓ డాక్టర్ పెంచలయ్య సూచించారు. శుక్రవారం సంతపేటలోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో కమ్యూనిటీ అడ్వైజరి బోర్డు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ సమాజానికి ఇబ్బందికరంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారికి మెరుగైన వైద్య సేవలందించడంతో పాటు నైతిక విలువలు పెంపొందించేందుకు ప్రణాళికను సిద్ధం చేసి అమలు చేస్తున్నామన్నారు. వారితో మంచి వైపు మార్పు తీసుకురావడమే ప్రధాన కర్తవ్యంగా పని చేయాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు మరింత చురుగ్గా పాల్గొని లక్ష్యాలు సాధించాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీఎంహెచ్ఓ, జిల్లా ఎయిడ్స్ నివారణ అధికారి డాక్టర్ భాదరవలి, పలువురు స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

## న్యూస్ కవరేజ్ కోసం వెళ్లి వీడియో చిత్రీకరిస్తున్న జర్నలిస్టుపై దాడికి యత్నం




**సైదాపురం, నవంబర్ 22, ప్రభాతవార్త** న్యూస్ కవరేజ్ చేసేందుకు వెళ్లిన జర్నలిస్టుపై ఓ మద్యం సిండికేట్ వ్యాపారి దురుసుగా ప్రవర్తించి చొక్కా పట్టుకుని బెదిరించి దాడి చేసేందుకు యత్నించాడని సీనియర్ జర్నలిస్టు చింత లపల్లి రవీంద్రనాథ్ పోలీసు లకు ఫిర్యాదు చేశానని తెలిపారు. చింతలపల్లి రవీం ద్రనాథ్ వివరాల మేరకు.. మండల పరిధిలోని కలిచేడు గ్రామ హరిజన వాడ ప్రాంతంలో ఊరు రోడ్డు మధ్యలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడంపై ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలు, మహిళలు నిరసన తెలుపుతుండగా న్యూస్ కవరేజ్ కొరకు వెళ్ళగా ఓ మద్యం సిండికేట్ వ్యాపారి ఆయన చొక్కాను పట్టుకుని, ఐడీ కార్డు లాక్కొని బెదిరించి దాడికి ప్రయత్నం చేశాడని చింతలపల్లి రవీంద్ర తెలిపాడు. ఈ వీడియోను అతనితో పాటు వచ్చిన మరికొంత మంది మద్యం సిండికేట్ వ్యాపారస్తులు వారి ఫోన్లో వీడియో చిత్రీకరించారని రవీంద్రనాథ్ అన్నారు. ఈ విషయమై స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిం దని తెలిపారు. వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యా దు చేయడం జరిగిందని తెలిపారు.

## ఆధార్ కేంద్రాల చుట్టూ తిరుగుతున్న విద్యార్దులు, తల్లిదండ్రులు



వలేటివారిపాలెం నవంబరు 22, ప్రభాతవార్త అపార్ (అకడమిక్ సమాచారాన్ని నిక్షిప్తం చేసెందుకు కే ంద్రప్రభుత్వం ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంటు రిజ స్ట్రీ) నమోదుకు విద్యార్దులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అల్లాడుతన్నా రు. స్కూలు రికార్డులోని పేరు, పుట్టిన తేది, అడ్రసు తదతర వివరాలతో ఆధార్ కార్డులోని వివరాలు పోవడం లేదు. వీటిని సరిచేసుకరమ్మని పాఠశాల యాజమాన్యాలు తల్లిదండ్రులకు చెప్తున్నారు. ఈ వివరాలు సరిచేయాలంటే జనన ధృవపత్రాలు లేదా 10వ తంగతి మార్కులిస్టును మాత్రమే ఆధార్ కేంద్రాలు అంగీకరిస్తున్నాయి. దీనితో 10వ తరగతి లోపు విద్యార్దులు అష్టకష్టాలు పడుతున్నారు. ఒకరు అర సంబందిత ధృవపత్రాలు సమకూర్చుకున్నప్పటికిని ఆధార్ అప్‌డేట్ కావడానికి 10 నుంచి 15రోజులు పడుతుంది. జనన ధృవీకరణ పత్రాలు కోసం పంచాయతీలు, వైద్యశాలల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నారు. అయినా సంబందిత వివరాలు పంచాయతీ రికార్డుల్లో పూర్తిస్థాయిలో నమోదు కాలేదు. మండలంలో కనీసం 40శాతం కూడా పూర్తికాలేదు. వలేటివారిపాలెం హైసూ ్కలులో 200 మందికి పైగానూ, చుండి మోడల్ స్కూలులో 522మందికి గానూ 259 మందిదాకా అపార్ పెండింగులో ఉన్నాయి. ఈ విషయంలో తామేమి చేయలేని పరిస్థితి అని సంబందిత యాజమాన్యాలు చెప్తున్నారు. పరిస్థితులు ఇలా ఉంటే ప్రత్యామ్నయం ఆలోచించాల్సిన డీఈవో పాఠశాలల యాజ మాన్యాలతో వత్తిడి పెంచుతున్నారు. శుకృవారం సమావేశమై మండలంలో అపార్ నమోదులో వెనుకబడడాన్ని ఆక్షేపిస్తున్నారు. త్వరిత గతిన పూర్తి చేయాలని హుకం జారీచేసిపోయారు. దీంతో ఉపాధ్యాయులుతోపాటు విద్యార్దులు తల్లిదండ్రులు ఏమి చేయాలో దిక్కుతోచక తలలు పట్టుకుంటున్నారు.

**అందుబాటులో లేని కార్యదర్శి:** గత నెల రోజులుగా జనన ధృవీకరణ పత్రాల కోసం వలేటివారిపాలెంల పంచాయతీ చుట్టూ తిరుగుతున్నారు. అయినా కార్యదర్శి అందుబాటులో లేదు. దీంతో జనం అల్లాడుతున్నారు. ఈ విషయంలో ఎంపీడీవో నరేంద్రదేవ్ చుండిలోనూ, పోకూరులోనూ ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించారు. ఈ సమయంలో బాధితులు ఆధార్ సెంటర్ చుట్టూ తిరిగారు. సరియైన ధృవపత్రాలు లేవన్న కారణంగా వారంతా వెనుతిరిగారు. పరిస్థితులు ఇలా ఉంటే అందుబాటులో ఉన్న ఆధార్ కేంద్రంనకు సంబందించిన మెషినరీ సైతం పాడైపోయింది. దీంతో మండల ప్రజలు ఇక్కట్లు వర్ణనాతీతం.

## బాల్యవివాహాల వలన అనేక నష్టాలు



**కోవూరు నవంబర్ 22 ప్రభాతవార్త** బాల్య వివాహాలు చేయడం వలన బాలిక యొక్క ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా ఆరోగ్యపరంగా అనేక నష్టాలు ఉన్నాయని ఇనమడుగు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు తెలిపారు. కోవూరు మండలం గుమ్మళ్ళ దిబ్బ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం కోవూరు ఐసిడిఎస్ ప్రాజక్టు ఆద్వర్యంలో బాల్య వివాహం వలన కలిగే నష్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతు బాల్య వివాహాలు చేయడం చట్టరిత్యా నేరమని హెచ్చరించారు. బాలికకు కనీస వయస్సు రాకుండా వివాహం చేయడం వలన వారిలో ఆరోగ్య పరమైన ఇబ్బందులు ఏర్పడుతాయని, కాన్పు సమయంలో అనేక నష్టాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులు తమ బిడ్డలకు వివాహ వయస్సు వచ్చిన తరువాతే వివాహాలు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంఇఒ 2 వై చెంచు లక్ష్మమ్మ సూపర్‌వైజర్ రాధిక అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లిలో 10వ తరగతి విద్యార్ధిపై దాడి

**మర్రిపాడు, నవంబర్22ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలో 10వ తరగతి విద్యార్ధిని రెహనా పై అదే గ్రామానికి చెందిన చెరుకూరు మదార్ కర్రతో శుక్రవారం దాడి చేశాడు. తరచూ విద్యార్ధిని వేధిస్తూ చంపేస్తానంటూ బెదిరస్తుండేవాడని రెహనా తల్లిదండ్రులు తెలిపారు. తీవ్ర గాయాలతో ఉన్న రెహనాను ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రక్తదానం చేసిన ఎన్‌సీసీ విద్యార్థులు




**నెల్లూరు, నవంబర్ 22, ప్రభాతవార్త-వైద్యం** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, నెల్లూరు జిల్లా శాఖ నిర్వహిస్తున్న బ్లడ్ బ్యాంక్, ఎన్.దినేష్, లెఫ్టినెంట్ కల్నల్, రజిత్ సేన్ గుప్తా, సుబేదారు, సీహెచ్ ప్రసాద్, సీటీఓ కృష్ణచైతన్య డిగ్రీ కాలేజీ, బి.పెంచల ప్రసాద్, ఏఎన్ఓ లెఫ్టినెంట్, రావుస్ డిగ్రీ కాలేజీ, ఎన్.సురేష్, సీటీఓ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల సహకారంతో 43 మంది ఎన్‌సీసీ విద్యార్ధులు 2(ఏ) ఈఎంఈ ఎన్‌సీసీ యూనిట్, ఎకే నగర్ నందు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్.వరప్రసాద్, ఎంబీబీఎస్ బి.భాస్కరరావు, మోటివేటర్(కౌన్సిలర్, ఏ.కృష్ణవేణి, స్టాఫ్ నర్సు, ఎం.వెంకటేష్, టెక్నీషియన్, ఇతర రెడ్ క్రాస్ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## మండలానికి మినీ స్టేడియం ఏర్పాటు చేయండి

### - అసెంబ్లీలో కోవూరు ఎమ్మెల్యే



**కోవూరు, నవంబం22 ప్రభాతవార్త :** యువత పెడదోవన పయనించకుండా ఉండాలంటే క్రీడారంగాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శుక్రవారం ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ప్రతి మండలానికి ఒక మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా విడవలూరు మండలంలో ఉన్న మినీ స్టేడియం అసంపూర్తిగా ఉందని, దానికి నిధులు మంజూరు చేసి వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. 2014 సంవత్సరంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్న సమయంలో మినీ స్టేడియం ఏర్పాటుకు నిధులు విడుదల చేశారని, 75 శాతం పనులు పూర్తి కావడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా మిగిలిన పనులు పూర్తి కాలేదన్నారు. తీర ప్రాంత గ్రామాల్లో మత్స్యకార యువకుల్లో క్రీడా నైపుణ్యం ఎక్కువగా ఉందని, అటువంటి వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో క్రీడా పరికరాలు, వ్యాయామ ఉపాధ్యాయులు లేక కొరతగా ఉందని, దానిని కూడా ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. కోవూరు నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఒక మినీ స్టేడియం ఏర్పాటుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె విజ్ఞప్తి చేశారు.

## సైబర్ నేరాలపై విద్యార్దులకు అవగాహన



**సైదాపురం, నవంబర్ 22, ప్రభాతవార్త** మండల కేంద్రమైన సైదాపురంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు విద్యార్ధులకు నెల్లూరు జిల్లా పోలీసు వారి ఆధ్వర్యంలో ఎస్సై కాంతికుమార్ సైబర్ నేరాలపై శుక్రవారం అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాలు, ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైమ్, సోషల్ మీడియా, గంజాయి లాంటి వాటికి దూరంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని విద్యార్ధులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పురుషొత్తం శివకుమార్, ఎన్జీవో మల్లిఖార్జున్, విద్యార్ధులు పాల్గొన్నారు.

## బాలికలపై జరుగుతున్న లైంగిక వేదింపులపై అవగాహన



**సైదాపురం, నవంబర్ 22, ప్రభాతవార్త** మండల కేంద్రమైన సైదాపురంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు రాపూరు సీడీపీఓ సునంద ఆధ్వర్యంలో సఖీ వన్‌స్టాప్ సెంటర్ అధ్యక్షురాలు షేక్ షహనాజ్ ఆడ పిల్లలపై జరుగుతున్న లైంగిక వేదింపులపై విద్యార్ధులకు అవగాహన కల్పించారు. లైంగిక వేదింపులు జరిగినప్పుడు ఏ విధంగా ఎదుర్కోవాలో వారికి వివరించారు. ముఖ్యంగా బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్లు ధనమ్మ, ఫాతిమ, ఉపాధ్యాయులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

## సాఫీగా మండల సర్వసభ్య సమావేశం




**ఉలవపాడు, నవంబర్ 22, ప్రభాతవార్త** మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం వాడీవేడిగా సాగింది. స్థానిక ఎంపీడీఓ ఎస్.విజయ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ వాయలమస్తానమ్మ, జడ్పీటీసీ చేవూరి అరుణ, తహశీల్దార్ లావణ్యలు ముఖ్య అతిదులుగా విచ్చేశారు. ఆయా శాఖల అధికారులు తమతమ శాఖల ద్వారా మండల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అందిస్తున్న సేవలను వివరించారు. వీటిపై ప్రజా ప్రతినిధులు పంచాయతీలలో సమస్యలను లేవనెత్తి అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ అధికారులు అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహారించే వారి పట్ల తాము కూడా కఠినంగా వ్యవహారిస్తామన్నారు. ఉలవపాడు ఆరోగ్య శాఖకు చెందిన అధికారులు హాజరు కాకపోవడాన్ని వారు తప్పు పట్టారు. స్థానిక ఆసుపత్రిలోని రోగులను ప్రతి చిన్న రుగ్మతకు రిఫరల్ రాయడం సరైన విధానం కాదని, ఆసుపత్రిలో రోగులు పట్ల డాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని అందులో ఉండటం లేదని వైస్ ఎంపీపీ ఫజల్ తెలిపారు. బదిలీపై వచ్చిన పంచాయతీ కార్యదర్శులను ఎంపీడీఓ విజయ ప్రజాప్రతినిధులకు అధికారులకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమానికి ముందుగా ఎంపీటీసీలు, సర్పంచ్‌లు సర్వసభ్య సమావేశంలో వివిధ శాఖ అధికారులు తమకు ఎటువంటి సమాచారం ఇవ్వడం లేదని సర్వసభ్య సమావేశ హాల్లోకి రావడానికి నిరాకరించారు. వెంటనే ఎంపీడీఓ ఈ సమస్యను పరిష్కరించడానికి ఇటువంటి కార్యక్రమం జరిగిన సర్పంచ్‌లకు ఎంపీటీసీలకు, ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వాలని ఆమె వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు.

## డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన



**ఉలవపాడు, నవంబర్ 22, ప్రభాతవార్త** ఉలవపాడు పోలీసు స్టేషన్ పరిధిలో జీవీఎస్‌ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెల్లూరు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డ్రగ్స్ రహిత రాష్ట్రంగా డ్రగ్స్ నిర్మూలించాలని ఉద్దేశంతో స్థానిక ఎస్సై అంకమ్మ జూనియర్ కళాశాల విద్యార్ధులకు డ్రగ్స్ తీసుకుంటే కలిగే దుష్పరిణామాలు, దాని పర్యవసానాలు తెలిపారు. ఎవరైనా డ్రగ్ సరఫరా గాని అదే విధంగా తీసుకున్నట్లయితే వాటికి సంబంధించిన వివరాలను తెలియజేయాలన్నారు. విద్యార్ధులు తమ భవిష్యత్తును మంచిగా నిర్మించుకోవాలని ఎలాంటి చెడు ప్రవర్తనలకి, దుర అలవాట్లకు లోను కాకూడదని విద్యార్ధులకు వివరించారు. డ్రగ్స్ నిర్మూలనకు విద్యార్ధులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్ గారపాటి గోపిచంద్, ప్రకాష్, ఎన్ఎస్ఎస్ ఫ్రోగ్రాం ఆఫీసర్ జ్యోతి, లైబ్రరీ సైన్స్ అధ్యాపకులు హనుమంతరావు, జంతు శాస్త్ర అధ్యాపకులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల విభజనపై కోటి తీర్దం గ్రామసభ



చేజర్ల నవంబర్ 22 ప్రభాతవార్త చేజర్ల మండలంలోని కోటి తీర్దం ,తూర్పు కంభంపాడు గ్రామాలను రెవిన్యూ గ్రామాలుగా విభజించుటపై కోటి తీర్దం గ్రామ పంచాయితీ కార్యాలయంలో శుక్రవారం చేజర్ల మండల ఇంచార్జి తహసిల్దారు మస్తానయ్య అద్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్బంగా కోటి తీర్దం రెవిన్యూ గ్రామ విభజనపై తహసిల్దారు మండలాభివృద్ధి అధికారి విజయలలిత, గ్రామ ప్రజా ప్రతినిదులు, గ్రామస్తులతో చర్చించి వారికి గల అభ్యంతరాలను ఈనెల 25 వ తేదిలోగా లిఖిత పూర్వకంగా వ్రాసి చేజర్ల తహసిల్దారు కార్యాలయంలో ఇవ్వాలని సూచించారు. రెండు గ్రామాల్లో ఉన్న రెవిన్యూ సమస్యలపై చర్చించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నలూరు శ్రీనివాసులు నాయుడు, నెలకొండ శ్రీనివాసులునాయుడు, సప్పడి వెంకటేశ్వర్లు, కొమ్మి శంకరయ్య, అనిల్ వైకాపానాయకులు గోతం వెంకటసుబ్బయ్య, గ్రామ రెవిన్యూ అధికారి కోటి గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేటలో అక్రమ మద్యం పట్టివేత



**అనుమసముద్రంపేట, నవంబర్22ప్రభాతవార్త:** మండలకేంద్రమైన ఏఎస్‌పేటలోని సాయిబాబా గుడి వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా మండలంలోని జమ్మవరం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి 14 అక్రమ మద్యం బాటిల్స్‌ను తరలిస్తుండగా పట్టుబడ్డాడు. అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు. ఈసందర్భంగా ఎస్ఐ సైదులు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి అక్రమ మద్యం రవాణా చేసినా అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని , అలాంటివారిఐ కేసులు నమోదు చేస్తామన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అక్రమ మద్యం రవాణాను అరికట్టడానికి ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేశామని ఎస్ఐ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎఎస్ఐ భాస్కర్‌రెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

## పంటలపై రైతులకు అవగాహనా సదస్సు



**అనుమసముద్రంపేట, నవంబర్22ప్రభాతవార్త:** మండలంలోని వేల్పులగుంట గ్రామంలో వ్యవసాయంపై రైతులకు అవగాహనా సదస్సును మండల వ్యవసాయా ధికారి టి.రజని ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వేల్పులగుంటలో పొగాకు పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంట లైన మినుము, శనగ, పెసరలాంటి పప్పు ధాన్యాలు సాగుచేయాలన్నారు. ఈకా ర్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాల కులు వి.దేవసేనమ్మ మాట్లాడుతూ పొగాకు కు బదులుగా పప్పు ధాన్యాలు సాగుచేసి మానవాళి ఆరోగ్యాన్ని కాపాడి పప్పు ధాన్యాల ఉత్పత్తి పెంచాలని త ద్వారా రైతులు తమ ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎఫ్‌పిఒ చైర్మెన్ శ్రీనివాసులునాయుడు, ఎఇఒ చిరంజీవి, వ్యవసాయ శాఖ సిబ్బంది హేమంత్, నవాజ్ ,రైతులు పాల్గొన్నారు.

## సాంఘిక రుగ్మతల నివారణపై విద్యార్థులకు అవగాహన



**అనుమసముద్రంపేట, నవంబర్22 ప్రభాతవార్త:** సాంఘిక రుగ్మతుల నివారణ అనే అంశంపై శుక్రవారం సంగం సిఐ వేమారెడ్డి, ఎఎస్‌పేట ఎస్ఐ ఎ.సైదులు స్థానిక మోడల్ స్కూల్ అండ్ కాలేజ్‌లో విద్యార్థులకు అవగాహనా సదస్సును నిర్వ హించారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామ న్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చెడు అలవాట్లకు బానిసైతే అది ఆ వ్యక్తి కుటుంబం, సమాజంపై ప్రభావం చూపుతుందన్నారు. అన్‌లైన్ వ్యవహా రాలు, మత్తుపదార్థాలు సేవించడం, చెడు వ్యసనాలకు , చెడు అలవాట్లకు బాని సలయితే అది వ్యక్తుల జీవితంపై మాత్రమే కాకుండా సమాజంపై ప్రభావం చూపుతుందన్నారు. ఈ విషయాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాల న్నారు. విద్యార్థులు కూడా అవగాహనతోపాటు మంచి అలవాట్లు నేర్చుకొని బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ హుస్సేన్ పీరా, ఎఎస్ఐ భాస్కర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వినియోగం - నేటి యువత కోల్పోతున్న భవిష్యత్



మర్రిపాడు, నవంబర్22ప్రభాతవార్త: మండలంలోని నందవరం ఎపి మోడల్ స్కూల్లో శుక్రవారం మాదకద్రవ్యాల వినియోగం వలన నేటి యువత కోల్పోతున్న వారి భవిష్యత్తు గురించి పాఠశాలలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యూత్ ఎఫైర్ అండ్ స్పోర్ట్స్ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో వన్‌డే అవేర్‌నెస్ ప్రోగ్రాంను డిస్ట్రిక్ట్ యూవత్ ఆఫీసర్ కె.మహేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్వోదయ కాలేజీ రిటైర్డ్ ప్రిన్స్‌పాల్ , టైటస్ నిర్మల్‌కుమార్ , విశిష్ట అతిథిగా ఆత్మకూరు సిఐ జి.గంగాధర్ ,ఎస్ఐ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలయితే వారి జీవితాలు ఎలా నాశనమవుతాయో ఉదాహరణలతో వివరించారు. ఈకార్యక్రమంలో డిఆర్‌పి ఎన్‌ఎపిడిడిఆర్‌కి డిస్ట్రిక్ట్ రీసోర్స్ పర్సన్స్‌గా సి.హెచ్.కళావాణి, వై.చంద్రావతి , ప్రిన్స్‌పాల్ లక్ష్మీనారాయణ, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 24న కార్తీక మాస యాదవ వనభోజనాలను విజయవంతం చేయండి



నెల్లూరు, నవంబర్ 22, ప్రభాతవార్త ఈనెల 24న కార్తీక మాస యాదవ వనభోజనాలు గొలగమూడి రోడ్డు కొండాయపాలెంలో గల నెల్లూరు జిల్లా యాదవ్ భవన నిర్మాణ ప్రాంగణం నందు జరిగింది. నెల్లూరు జిల్లా యాదవ భవన్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం ఇందుకు సంబంధించి స్థానిక సంఘ కార్యాలయంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, నెల్లూరు మాజీ సిటీ ఎమ్మెల్యే మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు బీద రవిచంద్ర, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, నెల్లూరు జిల్లాలోని జడ్పీటీసీ సభ్యులు, నాయకులు ఎంపీపీ సభ్యులు ఎంపీటీసీ సభ్యులు, డాక్టర్లు, ఉద్యోగస్తులు, లాయర్లు, టీచర్లు, రైతులు పారిశ్రామిక వేత్తలు, వ్యాపారస్తులు ఇలా వివిధ రంగాల వారు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లాలోని యాదవ బంధువులందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి అక్కడ జరగబోవు విసిరిగ చెట్టు పూజ కృష్ణ పూజ, శివ పూజ, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించనున్నారు. కావున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బొమ్మి నాగ కిషోర్ యాదవ్, చైర్మన్ అండ్ మేనేజింగ్ ట్రస్టు సభ్యులు అన్నంగి రమణయ్య, రాయి రమణయ్య, దేవరాల సుబ్రహ్మణ్యం యాదవ్, గంగూల మధుసూదన్, సంజీవరామ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పేదపిల్లల మధ్య సిస్టర్ విమలారూబి పుట్టినరోజు వేడుకలు



**కావలిరూరల్, నవంబర్22 ప్రభాతవార్త:** కావలి సెయింట్ఆన్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ విమలారూబి జన్మదినాన్ని పట్టణంలోని తుఫాన్‌నగర్‌లోగల సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో పేదపిల్లల మధ్య కేక్‌ను కట్‌చేసి పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆ సంస్థద్వారా చదువుకుంటున్న పేదలపిల్లలకు దుప్పట్లు పంపిణిచేయడం జరిగింది. ఈ సందర్భంగా సెయింట్ఆన్స్ ఉపాధ్యాయులు ప్రవీణ్, మెరీనా, వనజ, అన్నపూర్ణమ్మ, జెవి లలిత, శ్రీహరి, రమణలు మాట్లాడారు. ప్రిన్సిపాల్ సిస్టర్ విమలారూబి మా ఉపాధ్యాయులందరిని ఎంతో అభిమానంగా చూస్తారని తెలియచేశారు. ఆమెపై మాకుఉన్న గౌరవంతో సంయుక్తసేవాసంస్థలో చదువుకుంటున్న పేదవిద్యార్థుల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం జరిగిందని తెలియచేశారు. ఈ సందర్భంగా సిస్టర్ విమలారూబికి ఉపాధ్యాయులందరి తరఫునా జన్మదినశుభాకాంక్షలు తెలియచేశారు. ప్రిన్సిపాల్ విమలారూబి మాట్లాడారు. తన జన్మదినాన్ని పేదలపిల్లల మధ్య జరుపుకోవడం తనకెంతో ఆనందంగా ఉందని తెలియచేశారు. తనకు తెలియకుండా ప్రత్యేకమైన బహుమతిని అందచేసిన తమ స్కూల్ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియచేశారు. సంయుక్తసేవాసంస్థ ద్వారా చదువుతున్న విద్యార్థులందరూ చక్కగా చదువుకుని ఉన్నతశిఖరాలకు చేరుకోవాలని సూచించారు. సంయుక్తసేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్రను అభినందించారు.

## చెత్తనుండి సంపదను సృష్టించడం చాలా అవసరం




**కావలిరూరల్, నవంబర్22 ప్రభాతవార్త :** చెత్తనుండి సంపదను సృష్టించడం చాలా అవసరమని ఆ మార్గాన్ని ప్రజలకు వీలైన ంతవరకు ఎక్కువగా చేరువయ్యేట్లుగా అవగాహన కల్పించాలని శ్రీ పొట్టి శ్రీ రాములు పురపాలక ఉన్న తపాఠశాల ప్రధా నోపాధ్యాయులు హయ్యాల్ హయ్యూమ్ తెలియ చేశారు. కావలి పట్టణం వెంగళ రావునగర్‌లోని శ్రీ పొట ్టిశ్రీరాములు ఉన్నతపాఠశాలనందు 10 ఆంధ్రనావెల్‌యూనిట్ ఆధ్వర్యంలో యన్‌సిసి క్యాండెట్స్ చెత్తనుండి సంపదను ఎలా సృష్టించాలో అనే అవగాహనర్యాలి శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలి యన్‌సిసి థార్డ్ ఆఫీసర్ తిప్పారెడ్డి కొండారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ ర్యాలిని ప్రధానోపాధ్యాయులు హయ్యాల్ హయ్యూం ప్రారంభించి మాట్లాడారు. యన్‌సిసి క్యాండెట్స్ పురవీధుల్లో తడిచెత్తను, పొడిచెత్తను, ప్రమాదకరచెత్తను విడివిడిగా పురపాలక పాదిశుధ్య సిబ్బందికి ఇవ్వాలని తెలియచేశారు. సహజవనరులను పరిమితంగా అవసరమైనమేరకు ఉపయోగించుకోవాలని, ఉపయోగించినవాటిని తిరిగి ఉపయోగించడం, తిరిగి తయారుచేయడం, ప్రమాదరకమైన పనికిరాని వస్తువులతో ఎలా తిరిగి ఉపయోగించాలి అనే విషయాలగురించి ప్రజలకు అవగాహన కల్పించేలా నినాదాలు చేస్తూ కొత్తశివాలయంరోడ్డు, ఆటోసెంటర్, బుడమగుంట రైల్వేగేటు, యఫ్‌సిఐ గోడౌన్‌మీదుగా పాఠశాలవరకు ర్యాలి నిర్వహించడం జరిగిందని తెలియచేశారు.

## మత్తు మనిషి జీవితాన్ని చిత్తుచేస్తుంది




**కావలిరూరల్, నవంబర్22 ప్రభాతవార్త :** మాదకద్రవ్యాలు ఎంతో అనర్ధదాయకమని మత్తు మనిషి జీవితాన్ని చిత్తుచేస్తుందని, యువత భవిష్యత్తు అంధాకారమవుతుందని కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి.రాజేశ్వరరావు తెలియచేశారు. స్థానిక డిబియస్ ఇంజనీరింగ్ కళాశాలలో శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా యస్‌పి ఆదేశాలమేరకు మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి.రాజేశ్వరరావు పాల్గొని విద్యార్ధిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మాదకద్రవ్యాలకు విద్యార్ధిని, విద్యార్థులు దూరంగా ఉండాలని తెలియచేశారు. విద్యార్ధిని, విద్యార్థులకు మాదకద్రవ్యాల ప్రమాదస్థాయి వాటిపై ఉన్నటువంటి చట్టాలగురించి అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థులు ఇప్పటినుంచి మత్తువదులు మనిషిగా మెదలు అని విద్యార్ధిని, విద్యార్థులకు పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణావల్ల కలిగే దుష్పరిణామాలు, చట్టపరమైన శిక్షలపై అవగాహన కల్పించడం జరిగింది. డిబియస్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడు మాట్లాడారు. నేటియువత మాదకద్రవ్యాల మహమ్మారిని తరిమికొట్టాలని లేదంటే అవి మానవజీవితాన్ని ఛిన్నాభిన్నం చేస్తాయని తెలియచేశారు. పిల్లల పరంగా తల్లిదండ్రులు చాలా జాగ్రత్తలు తీసుకోవాలని డ్రగ్స్ సమాజ మనుగడకు, యువత జీవితానికి వినాశనకారి అన్నారు. దీనిని పారద్రోలేందుకు ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా ముందుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.రావు, కళాశాల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జి.రమేష్‌బాబు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్ధిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ



**బిట్రగుంట, నవంబర్22 ప్రభాతవార్త :** బోగోలు మండలంలోని ఎరువులు, పురుగుమందులు, విత్తన విక్రయదుకాణాలను శుక్రవారం ఇంటర్నల్ స్క్వాడ్ అధికారులు కందుకూరు వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు పి.అనసూయ ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ తనిఖీల్లో స్టాక్ రిజిస్ట్రర్, నిల్వలు తేడాలుండడంతో 15, 27,700 రూపాయలు విలువచేసే ఎరువులను అమ్మకాలకు నిలిపివేశారు. రికార్డులు సరిచేసిన తర్వాత వాటి విక్రయాలకు అనుమతినిస్తామని చెప్పారు. యమ్మార్పి రేట్లకే రైతులకు ఎరువులు విక్రయించకపోతే చర్యలు తీసుకుంటామని దుకాణదారులకు హెచ్చరించారు. ఈ తనిఖీల కార్యక్రమంలో కావలి, బోగోలు వ్యవసాయశాఖ అధికారిణిలు అనిత, విజయలక్ష్మిలు పాల్గొన్నారు.

## సీనియర్ న్యాయవాదుల అనుభవాలను పరిగణలోనికి తీసుకోవాలి




**కావలి, నవంబర్22 ప్రభాతవార్త :** సీనియర్ న్యాయవాదుల అనుభ వాలను పరిగణలోనికి తీసుకుని న్యాయవాదవృత్తికి వన్నెతేవాలని న్యాయమూర్తులు కోరారు. కావలి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కాటా సురేంద్రరెడ్డి అధ్యక్షతన కావలి బార్ అసోసియేషన్‌లో శుక్రవారం జూనియర్ న్యాయవాదుల పరిచయకార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్‌జడ్జి శోభ, ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి సుధాకర్, స్పెషల్ మేజిస్ట్రేట్ పరశురామ్‌లు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. జూనియర్ న్యాయవాదులు న్యాయవాద వృత్తిలో బాగా రాణించాలని, మంచిపేరు తెచ్చుకోవాలని న్యాయమూర్తులు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు దేవరపల్లి వేణుగోపాల్‌రెడ్డి, యస్‌యక్స్ కెనడి, పివి.శివప్రసాదరెడ్డి, ఎ.జనన్మోహన్‌రావు, ఐ.సాయిప్రసాద్‌లు న్యాయవాద వృత్తిలో వారి అనుభవాలను తెలియచేశారు. న్యాయవాదుల సంఘం ప్రధానకార్యదర్శి మిట్టసల జయప్రకాష్ మాట్లాడుతూ న్యాయవాదులు డ్రెస్‌కోడ్, కోర్టుహాల్‌లో నడుచుకోవాల్సిన విధానాలపై వివరించారు. న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు సిహెచ్.సునీల్‌బాబు, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కార్యదర్శి అభిషేక్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు శ్రీకాంత్, మహిళాప్రతినిధి జ్యోతి, అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్ టి.మల్లికార్జున్, పివి.రమణారెడ్డి, సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## నేడు 5 గంటలు విద్యుత్ కోత



**కోవూరు నవంబర్ 22 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని పాటూరు సబ్‌స్టేషన్ పరిధిలో 33.11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మత్తులు కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుండి బంటిగంట వరకు ఆయా సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ట్రాన్స్‌కో డిఇ మధుసూదన్‌రావు తెలిపారు. ఈ మేరకు ఆయన కార్యాలయంలో మాట్లాడుతు మండ పరిధిలోని పాటూరు,గంగవరం, కోవూరు,కొత్తూరు రోడ్డు,శాంతినగర్,పిఆర్ కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఈ విషయాన్ని విద్యుత్ వినియోగ దారులు గమనించాలని ఆయన కోరారు.

## విద్యార్థులు డ్రగ్స్‌బారిన పడి ప్రాణాలపై ముప్పు తెచ్చుకోవద్దు




**బిట్రగుంట,నవంబర్22ప్రభాతవార్త:** విద్యార్థులు డ్రగ్స్‌బారినపడి ప్రాణాలపైకి ముప్పు తెచ్చుకోవద్దని కావలి రూరల్ సిఐ పాపారావ్ హెచ్చ రించారు. మండల కేంద్రమైన బిట్రగుంటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్, మత్తు పదార్థాల వాడకాల వలన జరిగే అనర్థాల గురించి విద్యార్థులకువివరించారు. మత్తు పదార్థాల బారిన పడి విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. ఈకార్యక్రమంలో బిట్రగుంట ఎస్ఐ భోజ్య కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల పొలాలను పరిశీలించిన వ్యవసాయాధికారి రవికుమార్



**గుడ్లూరు, నవంబర్ 22, ప్రభాతవార్త :** మండలంలోని చేవూరు, రావూరు రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి బి.రవికుమార్ అధ్యక్షతన పొలం బడి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసా యాధికారి రైతుల పొలాలను పరిశీలించి తగు సూచనలు, సలహాలు అందజేశారు. పంటల్లో వచ్చే తెగుళ్ళ గురించి వివరించి వాటి నివారణ చర్యల గురించి తెలియజేశారు. పంటల్లో సస్యరక్షణ చర్యలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు షారుక్ ఖాన్, శైలజ, రైతులు పాల్గొన్నారు.

## పశుగణన పారదర్శకంగా చేయాలి



**కందుకూరు, నవంబర్ 22, ప్రభాతవార్త :** కందుకూరు డివిజన్ పశుసంవర్ధక శాక ఉప సంచాలకులు కార్యాలయంలో డివిజన్‌లోని ఏడీ, పశు వైద్యుల సమీక్ష సమావేశం ఉపసంచాలకులు డాక్టర్ జి.శ్రీధర్‌రావు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నెల్లూరు జిల్లా జేడీ డాక్టర్ రమేష్‌నాయక్ హాజరై మాట్లాడుతూ అఖిల భారత 21వ పశుగణన పారదర్శకంగా చేయాలని చెప్పారు. డివిజన్‌లో నియమించిన 69 ఎన్యుమరేటర్స్‌లు డివిజన్‌లోని 1,10,204 గృహాలలో పశుగణన చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 2025 ఫిబ్రవరి 28వరకు జరుగుతుందన్నారు. 4-8 నిండిన ఆడ దూడలకు బ్రుసెల్లోసిస్ టీకాలను చేయాలని తెలియజేశారు. ఆంటీ మైక్రోబియలన రెసిస్టెన్స్ కాంపెయిన్‌లో భాగంగా ఆంటీ బయోటిక్స్‌ని అవసరమైన మేరకే ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమాయ సంచాలకులు డాక్టర్ పి.శ్రీనివాసులు, డాక్టర్ చైతన్య కిషోర్, డాక్టర్ మంజునాథ్, డాక్టర్ వై.శ్రీకాంత్, డివిజన్ పశువైద్యులు, పారా సిబ్బంది, ఏహెచ్ఏఎస్ పాల్గొన్నారు.

## డిసెంబర్ 22న పీవీరావు విగ్రహావిష్కరణ ఛలో ఒంగోలు



**కందుకూరు, నవంబర్ 22, ప్రభాతవార్త :** కందుకూరు నియోజకవర్గంలో దళిత సంఘాల కార్యాలయంలో మాల మహానాడు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పీవీ రావు విగ్రహావిష్కరణ కరపత్రాన్ని ఆవిష్కరించి ఏబీఎంఎస్ గౌరవ సలహాదారులు పాలేటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఒంగోలులోనే కలెక్టర్ ఆఫీసు ఎదురుగా మాల జాతి కోసం తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా పోరాడి ఢిల్లీలో చనిపోయిన పీవీ రావుని స్మరించుకుంటూ ఒంగోలులోని వచ్చే నెల డిసెంబర్ 22న మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు దాసరి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ విగ్రహానికి ప్రారంభకులుగా పీవీ రావు సతీమణి ప్రమీల విచ్చేస్తుందని ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడుకు చెందిన మాల ఉద్యమకారులంతా విచ్చేసి ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా శుక్రవారం నాడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘ సీనియర్ నాయకులు, పల్నాటి చెన్నయ్య, వీర బ్రహ్మయ్య, మెండ నరసింహ, తలారి బ్రహ్మయ్య, మేడికొండ మధు, వసంతరావు, ఎం.రమేష్, మిడసల మాధవ, మాల మహానాడు కందుకూరు నియోజకవర్గం చనమాల శ్రీధర్, మాలమహాసభ కార్యదర్శి పాలేటి కోటి, బండి భగత్, గోడపాటి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## జన్మనిచ్చిన తల్లిదండ్రులు మీరైతే ఈ చిన్నారులను సంరక్షించండి



**నెల్లూరు రూరల్, నవంబర్ 22, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ సంరక్షణలో బాలల వసతి గృహంలో ఈ ఫోటోలో కనిపిస్తున్న ఏడు మంది శిశువులను చిన్నప్పుడు నుండి మా సంరక్షణలోనే ఉన్నారు. వీరికి సంబంధించిన జన్మనిచ్చిన తల్లిదండ్రులు వీరిని గుర్తించి వివరాలు అందించిన ఎడల మీకు మీ పిల్లల్ని అప్పజెప్తామని జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ సాధికార అధికారిని తెలిపారు. నెల్లూరు రూరల్‌లోని రెవెన్యూ కాలనీ ఏకే నగర్‌లో ఉన్న శిశు సంరక్షణ బాలల వసతి గృహంలో సురక్షితంగా ఉన్నారు. మీకు సంబంధించిన వారిలో ఈ చిన్నారులు ఉంటే వెంటనే ఈ ఫోన్ నెంబర్ 0861 2355477, 9000789793 సంప్రదించగలరు. లేనియెడల వీరిని దత్తత ఇచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## నేడే జడ్పీలో సాధారణ సర్వసభ్య సమావేశాలు



**నెల్లూరు అర్బన్, నవంబర్ 22, ప్రభాత వార్త :** నేడు నూతన జిల్లా పరిషత్ కార్యాలయంలో, సాధారణ సర్వే సమావేశాలు ఉదయం 10 గం నుండి జరుపుకుంటున్నట్టు జడ్పీ సీఈవో విద్యారమ తెలిపారు. ఈ సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య, నేడ్ క్యాప్, జిల్లా వ్యవసాయ, నీటిపారుదల, వైద్య ఆరోగ్యశాఖ, మరియు ఇతర శాఖలతో సమీక్ష జరుపుకున్నట్లు జడ్పీ సీఈవో విద్య రమ తెలిపారు.

## ఘనంగా మాజీ సర్పంచ్ ఇందిరా జన్మదిన వేడుకలు



**కలువాయి నవంబర్ 22 ప్రభాతవార్త :** కలువాయి గ్రామ మాజీ సర్పంచ్ చల్లా ఇందిరా జన్మదిన వేడు కలను శుక్రవారం రఘురాంరెడ్డి యువత ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో విద్యా ర్థులకు విద్యా సామాగ్రి,స్వీట్లు పలు రకాల తిను బండారాలు అందజేశారు. విద్యార్థుల నడుమ చల్లా ఇందిరా కేకు కట్ చేసి వేడుకలను నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాఠశాల ప్రాం గణంలో మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో యువకులు పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్‌కు అడ్డంగా ఉన్న చెట్లు తొలగింపు

**వింజమూరు,నవంబర్22ప్రభాతవార్త:** వింజమూరులోని జైభీనగర్ కాలనీకి వెళ్ళేదారిలోని విద్యుత్ స్థంభాలకు అడ్డుగా ఉన్న చెట్లను శుక్రవారం తొలగించారు. ఇటీవల జరిగిన పంచాయతీ సర్వసభ్య సమావేశంలో స్థానిక వార్డు మెంబర్ శాంతమ్మ సర్పంచ్ ఎన్.సృజన దృష్టికి సమస్యను తీసుకెళ్ళడంతో ఆమె స్పందించి వెంటనే చెట్లను తొలగించారు. త్వరలోనే వీధిలైట్లు ఏర్పాటు చేసి కాలనీవాసుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేస్తామన్నారు. గతంలో చెట్లు పెరగడం వలన విషసర్పాలు సంచరిస్తుండడంతో ప్రజలకు ఇబ్బంది కరంగా, భయాందోళన కలిగించేందన్నారు. ప్రస్తుతం చెట్లు తొలగించడం వలన సమస్య తీరిందన్నారు.

## మాదకద్రవ్యాలతో భవిష్యత్ నాశనం



**పొదలకూరు, నవంబర్ 22, ప్రభాతవార్త :** మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమ వుతుం దని, మాదకద్రవ్యాల నివారణకు సమ ష్టిగా కృషి చేయాలని పొదలకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివరామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని విజ్ఞాన్ జూనియర్ కాలేజీలో మాదకద్రవ్యాల నివారణ, ఈవ్ టీచింగ్ ర్యాగింగ్, సైబర్ క్రైమ్, మోటార్ వెహికిల్ చట్టం, సీ.సీ కెమెరాల ఏర్పాటు పై పొదలకూరు ఎస్. ఐ హనీఫ్ తో కలిసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీ.ఐ శివరామకృష్ణ రెడ్డి,ఎస్.ఐ హనీఫ్ మాట్లాడుతూ గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్‌కు అలవాటుపడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నామని 112 లేదా సమీపంలో పోలీస్ వారికి తెలియజేయాలని సూచించారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ అనేవి నేరమని, ఎవరైనా తోటి విద్యార్థులపై ర్యాగింగ్ కు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలుంటాయని భవిష్యత్తు కోల్పోతారని తెలిపారు. సమస్యలు ఎదురైనప్పుడు యువత ధైర్యంతో ఎదుర్కోవాలే తప్ప ఆత్మహత్య అనేది సమస్యలకు పరిష్కారం కాదన్నారు. కళాశాలలు గుడులు ప్రధాన కోడల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే మంచిది అన్నారు. గ్రామాల్లో ప్రవేశ ద్వారం ,ఆలయాల వద్ద గ్రామానికి వెలుపలకు వెళ్లే మార్గంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే నేరాలను నియంత్రించ వచ్చునన్నారు. అలాగే మోటార్ వెహికల్ చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సోషల్ మీడియా వేధింపుల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అనవసర లింకులు షేర్ చేయకూడదని, తెలియని వ్యక్తుల ఫోన్ కాల్స్, లోన్ యాప్ లు, ఇన్వెస్ట్మెంట్లు, ఏపికె ఫైల్స్, బెట్టింగ్ యాప్స్ లాంటి వాటితో మోసపోకూడదని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి .ఎన్ .రెడ్డి, అకడమిక్ డీన్ చల్లా వెంకటకృష్ణ, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ అన్నం సుబ్బారావు, వైస్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, నెల్లూరు రూరల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ పొట్టి సుధాకర్, కన్యకా పరమేశ్వరి ఆలయ చైర్మన్ ఆదూరు సుబ్బులు, సభ్యులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## సైబర్ నేరాల నియంత్రణకు కృషి ...ఎస్పై రఘునాధ్




**వరికుంటపాడు,నవంబర్ 22,ప్రభాతవార్త :** సైబర్ నేరాలు అధికం అవుతున్న తరుణంలో వాటి నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పై రఘునాధ్ అన్నారు.శుక్రవారం మండలంలోని తిమ్మారెడ్డిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎస్పై రఘునాధ్ సైబర్ నేరాలు, గంజాయి,మాదక ద్రవ్యాలు,మహిళ,చిన్నారుల రక్షణ, రోడ్డు ప్రమాదాలు,బాల్య వివాహాల నియంత్రణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో నేడు అనేక రకాల మోసాలకు కేటుగాళ్లు పాల్పడుతున్నారని వాటిపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండడమే కాకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.మాదక ద్రవ్యాలు ,మత్తు పానియాలకు దూరంగా చిన్నారులు దూరంగా ఉండాలని సూచించారు.ఓటిపి పేర్లతో బ్యాంకుల్లో ఉన్న నగదును సైబర్ నేరగాళ్లు దోచుకుంటున్నారని,ఫోన్ లో ఏవరైన ఓటిపి చెప్పమంటే చెప్పకూడదని,అవసరం అయితే పోలీసులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.మాలకొండయ్య,ఉపాధ్యాయులు డి.వెంకటేశ్వర్లు ,పి.మనోహర్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహనా సదస్సు




**వింజమూరు, నవంబర్ 22ప్రభాతవార్త:** వింజమూరులోని నేతాజీ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల నియంత్రణపై విద్యార్థులకు ఎస్ఐ వీరప్రతాప్ శుక్రవారం అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చెడు అలవాట్లకు బానిసలయితే జీవితం నాశనమైపోతుందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలను ఆయన వివరించారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలు ఎంత అనర్థమో తెలుసుకోవాల్సిన అవ సరం ఉందన్నారు. మత్తు మనిషి జీవితాన్ని పిప్పి చేస్తుందని, యువత భవిష్యత్తు అంధ కారమ వుతుందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా వలన కలిగే దుష్పరిణామాలను , చట్టపరమైన శిక్షలను వివరించారు. నేటి యువత మాదకద్రవ్యాల మహమ్మారిని తరిమికొట్టాలన్నారు. విద్యార్థులు చెడు స్నేహాల వలనే మత్తుపదార్థాల కు అలవాటు పడతారని దాని ద్వారా వారి భవిష్యత్తును నాశనం చేసుకుంటారన్నారు. కళాశాల లెక్చరర్స్ తోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా విద్యార్థుల ప్రవర్తనను నిశితంగా పరిశీలించి పలు సూచనలు, సలహాలు అందించాలన్నారు.సైబర్ నేరాలు, రోడ్డుప్ర మాదాలు, ర్యాగింగ్ ల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉదయగిరి ఆర్టీసీ డిపోను తనిఖీ చేసిన ఆర్ఎం



**ఉదయగిరి, నవంబర్ 22, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి ఆర్టీసీ డిపోను శుక్రవారం నెల్లూరు ఆర్ఎం మురళి బాబు తనిఖీ చేశారు. డిపోలోని గ్యారేజీలోని పలు విభాగాలను ఆయన పరిశీలించారు. సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. డిపోను లాభాల బాటలో నడిపేందుకు సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమయపాలన వారోత్సవాలు రెండు నెలలకు ఒక సారి జరుగుతాయని, అవి ఈనెల 16వ తేదీ నుండి వచ్చే నెల 17వ తేదీ వరకు వారోత్సవాలు చెబుతాయని అన్నారు. ఉదయగిరి డిపో నుండి 18 సర్వీసులు ఇతర జిల్లాలకు వెళ్తున్నాయని అన్నారు. జోనల్ స్టాఫ్ దాంట్లో భాగంగా ఎయిర్బస్ డ్రైవర్లకు అన్న కాల్ ఈ రోజు నుండి రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతాయన్నారు. ప్రతి నెల 1వ తేదీ నుండి 6వ తేదీ వరకు డ్రైవర్లకు ట్రైనింగ్ ఇచ్చేది సంతోష వారోత్సవాలు అని అన్నారు. అలాగే ఇటీవల తక్కువ ప్యాసింజర్లు ఎక్కిన బస్సులకు గిఫ్ట్ స్కీం పెట్టి వారికి బహుమతులు అందజేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 223 బస్సులు వచ్చాయని, అందులో మన నెల్లూరు జిల్లాకు మొదటి విడత 58 బస్సులు వచ్చాయని అందులో భాగంగా ఉదయగిరికి 12 బస్సులు వచ్చాయని రెండో విడత త్వరలో మొదలు పెడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటరమణయ్య వృద్ధాప్యంలో నేత్రదానం



**కావలి, నవంబర్22 ప్రభాతవార్త :** కావలి మండలం పూలదరువు గ్రామానికి చెందిన నూవుశెట్టి వెంకటరమణయ్య వృద్ధాప్యంలో శుక్రవారం మృతిచెందారు. వారి కుమారులు ఉమాసాయిప్రసాద్, కృష్ణకిషోర్, గిరిచంద్‌లు రమణయ్య నేత్రాలను దానం చేశారు. ఈ సందర్భంగా మృతుని పెద్దకుమారుడు ఉమాసాయిప్రసాద్ మాట్లాడారు. తమ తండ్రి చిరకాలకోరిక మేరకు ఆయన మరణానంతరం కార్నియాలను రెడ్‌క్రాస్‌ద్వారా దానంచేసినట్లు తెలిపారు. తమ తండ్రి ప్రముఖ గాంధేయవాది అని తెలిపారు. దివంగత మాజీమంత్రి కలికి యానాదిరెడ్డి అనుచరుడుగా తమ తండ్రి కొనసాగారన్నారు. పూలదరువు గ్రామంలో కోదండరామస్వామి దేవాలయాన్ని నిర్మించారన్నారు. రక్తదానం, నేత్రదానంపట్ల సంపూర్ణ అవగాహన కలిగిఉండేవాడన్నారు. పలువురు బంధువులచే మరణానంతరం నేత్రదానం చేయించాడన్నారు. పూలదరువు గ్రామంలో రమణయ్య భౌతికకాయానికి రెడ్‌క్రాస్ ప్రతినిధులు డాకారపు రవిప్రకాష్, కలికి శ్రీహరిరెడ్డిలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఇది రెడ్‌క్రాస్‌ద్వారా జరిగిన 134వ నేత్రదానమన్నారు. 91 సంవత్సరాలు జీవించిన రమణయ్య కార్నియాలు మరో ఇద్దరు కార్నియా అంధులకు కొన్ని దశాబ్దాలపాటు చూపుకల్పిస్తాయన్నారు. రమణయ్య స్ఫూర్తితో కండ్లను కాటికి పంపకుండా కబోదులకు చూపుకల్పించాలని కోరారు. మోడరన్ ఐబ్యాంక్ సిబ్బంది వేణుగోపాల్ ఆధ్వర్యంలో కార్నియాలను సేకరించారు.

## కరెంట్‌షాక్ తగిలి కట్టా ప్రభాకర్ మృతి

**కావలి, నవంబర్22 ప్రభాతవార్త :** కావలి మండలం మోర్లవారిపాలెం గ్రామానికి చెందిన కట్టాప్రభాకర్ (43) పొలంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ఫీజు చెడిపోవడంతో ఫీజువేసి ఆన్‌చేయబోగా ప్రమాదవశాత్తు కరెంటుషాక్ తగిలి కిందపడిపోయాడు. శుక్రవారం కావలి ఏరియావైద్యశాలకు తరలించగా మృతిచెందినట్లు డాక్టర్లు ధృవీకరించినట్లు రూరల్‌పోలీసులు తెలిపారు. కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపిన పుట్టా దంపతులు



**బుచ్చి నవంబర్ 22 ప్రభాతవార్త** తిరుమల తిరుపతి ట్రస్టు బోర్డు మెంబర్ ,కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి జన్మదినం పురస్కరించుకొని అమరావతిలో జొన్నవాడ దేవస్థానం మాజీ ట్రస్టు బోర్డు మెంబర్ పుట్టా సుబ్రమణ్యం, లక్ష్మీకాంతమ్మ దంపతులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.శాలువా కప్పి ఎమ్మెల్యేకి గిఫ్ట్‌నులఅందజేశారు. ఆమె మరిన్నో జన్మదినోత్సవాలు జరుపుకోవాలని కాంక్షించారు.

## ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపిన చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ



**బుచ్చి నవంబర్ 22 ప్రభాతవార్త** కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి జన్మదినోత్సవం సందర్భంగా బుచ్చిరెడ్డిపాళెం చైర్‌పర్సన్‌మోర్ల సుప్రజ మురళీ దంపతులు అమరావతికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఆమెకు గిఫ్ట్ అందజేశారు.శాలు కప్పి సన్మానించారు. ఆమె మరెన్నో జన్మదినోత్సవాలు ఆనందోత్సహాలతో జరుపుకోవాలని వారు కాంక్షించారు.

## ఘనంగా ప్రశాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**నెల్లూరు, నవంబర్ 22, ప్రభాతవార్త-వైద్యం** కోవూరు శాసనసభ్యురాలు, టీటీడీ పాలక మండలి సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి జన్మదిన సందర్భంగా నగరంలోని జిల్లా కేంద్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెద్దఎత్తున జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో నుడా చైర్మన్ కోటంరెడ్డిశ్రీనివాసులురెడ్డితో కలిసి పాల్గొని కేక్ కట్ చేసి తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రత్యక్ష రాజకీయాలలోకి రాక మునుపూ వీపీఆర్ సహకారంతో పెద్దఎత్తున ధార్మిక కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు చేపట్టారని వెల్లడించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు ఆశీస్సులతో కోవూరు నియోజకవర్గం నుండి పోటీ చేసి కోవూరు చరిత్రలో ఎన్నడూ లేని మెజార్టీతో శాసనసభ్యులుగా ఎన్నికయ్యారని చెప్పారు. శాసనసభ్యులుగా ఎన్నికైన తరువాత నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులతో పాటు తన సొంత నిధులు వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని వివరించారు. రైతాంగం కోసం తన సొంత నిధులతో రెండు మిషన్లు కొనుగోలు చేసి నియోజకవర్గంలోని ఇరిగేషన్ కాలువల్లో పూడిక తీయించారన్నారు. నియోజకవర్గంలో ఉన్న పేద ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటూ వారికి తగిన సహాయం చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే మోదాలో తొలి జన్మదినం జరుపుకుంటున్న ప్రశాంతి రెడ్డికి భగవంతుడు ఆయురారోగ్యాలు, సిరిసంపదలు ప్రసాదించాలని, రాజకీయంగా మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూ ఆమెకు ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు , బీజేపీ నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహిళా ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు



**కోవూరు, నవంబం22 ప్రభాతవార్త :** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం అసెంబ్లీ ప్రాంగణంలో రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత ఆధ్వర్యంలో సహచర మహిళా ఎమ్మెల్యేలు ప్రత్యేకంగాశుభా కాంక్షలు తెలియజేశారు.అసెంబ్లీ ప్రాంగ ణంలో ప్రత్యే కంగా కేక్‌ను ఏర్పాటు చేసి ఆనందో త్సాహాల మధ్య ప్రశాంతిరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. హోం మంత్రితో పాటు సహచర మహిళా ఎమ్మెల్యేలు ఉన్నారు.

## ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది దాడులు

**కావలి, నవంబర్22 ప్రభాతవార్త** కావలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ యస్.శ్రీనివాసులు ఆధ్వర్యంలో జలదంకి మండలం చోడవరంలో అనధికారికంగా మద్యంసీసాలు విక్రయిస్తున్న వారిపై ఎక్సైజ్ సిబ్బంది దాడులు చేశారు. సురే వెంకటేశ్వరరెడ్డి వద్దనుంచి 180యంయల్ పరిమాణము కలిగిన పద్నాలుగు బ్రాందీ మద్యంసీసాలను స్వాధీనం చేసుకున్నారు. అతనిని అదుపులోకి తీసుకుని కేసునమోదు చేశారు. సిఐతోపాటు ఎక్సైజ్ పోలీసుసిబ్బంది పాల్గొన్నారు. అలాగే ఇదే మండలంలోని కమ్మవారిపాలెంలో చట్టవిరుద్ధంగా మద్యం సీసాలు విక్రయిస్తున్న గన్నవరపు వెంకటరమణయ్యను అదుపులోకి తీసుకుని అతనివద్ద ఉన్న పదహారు మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసునమోదు చేశారు. ఈ దాడుల్లో కావలి స్టేషన్ పిఅండ్ఈఐ యస్.శ్రీనివాసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి సయ్యద్.కాలేషావలి, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిష్కార మార్గం



**నెల్లూరు అర్బన్, నవంబర్ 22, ప్రభాతవార్త** జిల్లా కలెక్టర్ కార్యాల యంలో ప్రధాన ద్వారం లోపలికి రావడానికి ఇబ్బందులు పడుతున్న ప్రజల కోసం నడిచి రాడానికి అధి కారులు పరిష్కార మార్గం ఏర్పాటు చేసారు. ఇంతకు ముందు ప్రజలు లోపలికి రావాలి అంటే వాహనాల్లో తప్పితే నడిచి రాడానికి ప్రజలు వృద్ధులు చాలా ఇబ్బంది పడేవాళ్లు కానీ ఇప్పుడు కలెక్టర్ ఆదేశాలు మేరకు నడిచే మార్గం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరం.

## వివాహ రిజిస్ట్రేషన్లు పదేళ్లు పెంపు హర్షణీయం



**నెల్లూరు, నవంబర్ 22, ప్రభాతవార్త -వైద్యం** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్రైస్తవ వివాహ రిజర్వేషన్లకు విషయంలో పాస్టర్లకు మూడేళ్లు నుండి పదేళ్ళకు పెంచడం హర్షించదగ్గ విషయ మని క్రిస్టియన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఊరందూరు సురేంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా టీడీపీ కేంద్ర కార్యాలయం లో సురేంద్రబాబు విలేకర్ల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో క్రైస్త ముఖ్యమంత్రి ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి క్రైస్తవులకు ఐదు సంవత్సరాలుగా చేయని సంక్షేమాల అమలును, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు క్రైస్తవేతరులు అయినప్పటికి ఐదు నెలలోనే క్రైస్తవులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. అదే విధంగా క్రైస్తతవ భవనం కొరకు గతంలో 10 కోట్ల రూపాయలతో భవనం కట్టించారని ఆయన వెల్లడించారు. 10 శాతం పనులు మిగిలినప్పటికి గత ప్రభుత్వం ఐదేళ్లలో ఎటువంటి నిధులు కేటాయించలేదని సురేంద్రబాబు తెలిపారు. ఇటీవల బడ్జెట్‌లో 151 కోట్లు విడుదల చేయడం, పాస్టర్ ల గౌరవ వేతనం కొరకు రూ.29.49 కోట్లు కేటాయించడం పట్లఆనందం వ్యక్తం చేస్తున్నా ర న్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి సురేంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.

## అబ్దుల్ అజీజ్‌ని కలిసిన కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి



**నెల్లూరు, నవంబర్ 22, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు అర్బన్ డవలప్‌మెంట్ అథారిటి చైర్మన్‌గా నియమితులైన కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి శుక్రవారం నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్‌ని హరనాథపురంలోని అజీజ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అజీజ్‌ను కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆలింగనం చేసుకున్నారు. అనంతరం కాసేపు పలు విషయాలపై చర్చించుకున్నారు.

## మైపాడు బీచ్ అభివృద్ధికి సహకరించండి

### - ప్రభుత్వాన్ని కోరిన కోవూరు ఎమ్మెల్యే



**కోవూరు, నవంబం22 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ పరిధిలోని కనిగిరి రిజర్వాయర్‌ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి కోరారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఆమె మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గ పరిధిలోని మైపాడు బీచ్‌ను మరింత అభివృద్ధి చేసేలా ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా ఇందుకూరుపేట మండలంలో ఉన్న చాముండేశ్వరి ఆలయంతో పాటు పలు దేవాలయాలు ఉన్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని మైపాడు బీచ్‌ను మరింత అభివృద్ధి చేస్తే ఆ ప్రాంతం పర్యాటక ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దుకుంటుందన్నారు. అదేవిధంగా తీరప్రాంతాల గ్రామాల అభివృద్ధికై ప్రభుత్వ దృష్టి పెట్టాలన్నారు. పర్యాటక శాఖ మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి ఈ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. ముఖ్యంగా మైపాడు బీచ్ అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

## పోలంరెడ్డి దినేష్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన జనసేన నేత



**కోవూరు నవంబర్ 22 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పోరేషన్ చైర్మన్‌గా ప్రమాణస్వీకారంచేసిన పోలంరెడ్డి దినేష్‌రెడ్డిని శుక్రవారం ఆయన కార్యాల యంలో కోవూరు నియోజకవర్గం జనసేననేత సిహెచ్ శ్రీని వాసులురెడ్డికలిశారు. దినేష్‌రెడ్డిని శాలువాతో కప్పిసన్మానం చేశారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట జనసేన నాయకులున్నారు.

## పోలంరెడ్డి దినేష్‌రెడ్డిని సన్మానించిన బీద రవిచంద్ర



**నెల్లూరు, నవంబర్ 22, ప్రభాతవార్త- వైద్యం** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీక రించిన పోలంరెడ్డి దినేష్‌రెడ్డిని శుక్రవారం విజయ వాడలో రాష్ట్ర ఎన్విరాన్‌మెంట్ కా ర్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీశాసనమండలి సభ్యులు, మాజీ టీడీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పోలం రెడ్డి దినేష్‌రెడ్డిని శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీద రవిచంద్రని దినేష్‌రెడ్డి శాలువాతో సన్మానించారు. బీద రవిచంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నీపై నమ్మకంతో పెట్టిన నమ్మకానికి వన్నె తెచ్చేలా రాష్ట్ర వ్యాప్తంగా నీ పేరు మోగాలని దినేష్‌రెడ్డికి సూచించారు.

## ఎమ్మెల్యే కి శుభాకాంక్షలు తెలిపిన నేతలు



**బుచ్చి నవంబర్ 22 ప్రభావార్త** తిరుమల,తిరుపతి దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్, కోవూరు నియోజకర్గం శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంరెడ్డికి మిన గల్లు నాయకులు సురేష్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి ,సాల్మాన్‌పురం నాయకులు రఘురాంరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అమరావతిలో ఆమె స్వగ్రామానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపి ఆమెకు శాలుక కప్పి సన్మానించారు.

## ఎన్డీసీసీబీలో పదోన్నతులు



**నెల్లూరు క్రైమ్, నవంబర్ 22, ప్రభాతవార్త:** జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో పలువురు ఉద్యోగులకు ప్రమోషన్లు లభించాయి. కేంద్ర సహకార బ్యాంకు ప్రత్యేక అధికారి అయిన జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ తన కార్యాలయంలో శుక్రవారం పదోన్నతి పొందిన ఉద్యోగులకు సంబంధిత ఉత్తర్వులను అందచేశారు. ఆరు మంది మేనేజర్ స్థాయి ఉద్యోగులకు చీఫ్ మేనేజర్స్ గాను, ఐదుగురు అసిస్టెంట్ మేనేజర్ స్థాయి ఉద్యోగులను మేనేజర్ స్థాయికి ఉద్యోగోన్నతి కల్పించారు. మరో ఆరుగురు ఉద్యోగులకు అసిస్టెంట్ స్థాయి నుండి అసిస్టెంట్ మేనేజర్ స్థాయికి ప్రమోషన్లు లభించాయి. ఈ కార్యక్రమంలో ఏపీసిబిప రాష్ట్ర నాయకులు కుమార్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి జన్మదిన వేడుకలు



**బుచ్చి నవంబర్ 22 ప్రభాతవార్త** తిరుమల ,తిరుపతి దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ ,కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి జన్మదిన వేడుకలను కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద భారీ కేకునుకట్ చేసి జన్మదిన వేడుకలను కోలహలంగా చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు విబాగం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎం.వి శేషయ్య,ఏటూరు శివరామ కృష్ణారెడ్డి, బత్తల హరికృష్ణా, కావలి వెంకటేశ్వర్లు మాట్లాడుతు కోవూరు నియోజకవర్గం శాసనసభ్యురాలువేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని,మరినో జన్మదినోత్సవాలు జరుపుకోవాలని వారు కాంక్షించారు. తొలిసారి ఎమ్మెల్యే అయినా శాసనసభ్యులు సమస్యల పట్ల అద్భుతంగా మాట్లాడుతున్నారని వారు ప్రశంసించారు.ప్రశాంతిరెడ్డి నాయకత్వంలో కోవూరు నియోజకవర్గం అభివృద్ధిలో అగ్రగామి అవుతుందని అన్నారు.ఈ సందర్భంగా నాయకులు కేకును కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. ఈకార్యక్రమంలో టిడిపినాయకులు వల్లూరు రాఘవరెడ్డి, వింజం రామానాయుడు,తాళ్ళ నరసింహస్వామి, దుగ్గిశెట్టి హరినాద్,గుబ్బా సురేష్, రేబాల నాయకులు లఘంతోటి మస్తానయ్య, పెనుబల్లి శ్రీకాంత్‌రెడ్డి,బుచ్చినాయకులు దశరద్,వల్లూరు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లురెడ్డి, దళితనాయకులు ఉసురుపాటి ప్రసాద్, తమ్మిరెడ్డి మల్లికార్జున, తిరుమలేష్,మైనార్టీ నాయకులు, బిజెపినాయకులు రామిశెట్టి కళ్యాణ్, కాసా శ్రీనివాసులు, జనసేన నాయకులు మాదవ్, తుమ్మ ప్రసాద్ పలువురు టిడిపినాయకులు పాల్గొన్నారు.



## గంగవరకు కిరణ్‌కుమార్‌కు డాక్టరేట్ ప్రధానం



**నెల్లూరు,నవంబరు22 ప్రభాతవార్త-విద్య** నెల్లూరు నగరానికి చెందిన ప్రముఖ న్యాయవాది గంగవరపు కిరణ్‌కుమార్ కు రాజస్థాన్‌లోని భగవంత్ విశ్వ విద్యాలయం శుక్రవారం డాక్టరేట్(పిహెచ్‌డి)ను ప్రధానం చేసింది. భారతీయ మేధోసంపత్తి పాలనలో ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్‌ల పేటెంట్ రక్షణ, నిపుణుల సమస్యలు, లేఅవుట్‌ల పరిరక్షణ అంశంపై కిరణ్‌కుమార్ డాక్టర్ సంజయ చౌదరి, డాక్టర్ పూర్ణిమ శ్రీవాత్సవ ఆధ్వర్యంలో ఆజ్మీర్ నుండి పిహెచ్‌డిని విజయవంతంగా పూర్తిచేసి పట్టాను అందుకున్నారు. కాగా నగరానికి చెందిన న్యాయవాది కిరణ్‌కు డాక్టరేట్ రావటం పట్ల పుర ప్రముఖులు, తోటి లాయర్లు, న్యాయ నిపుణులు హర్షం వ్యక్తంచేవారు. ఆయన రానున్న రోజుల్లో మిరన్ని విశిష్టపురస్కారాలు అందుకోవాలనివారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఆచార్యులు, అద్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాల పట్ల అవగాహనతోనే నియంత్రణ సాధ్యం





**నెల్లూరు క్రైమ్, నవంబర్ 22, ప్రభాతవార్త :** సమాజంలో జరిగే వివిధ నేరాలు, వాటి తదనంతర పరిణామాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ద్వారా నేర నియంత్రణకు వీలు కలుగుతుందని వేదయపాలెం ఇన్స్పెక్టర్ కిషోర్ కుమార్ పేర్కొన్నారు. నేరాలు, వాటి నియంత్రణ పట్ల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎల్విఆర్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండే సమాజంలో జరిగే రెండు రకాల నేరాల పట్ల అవగాహన కలిగి అప్రమత్తతగా ఉండాలని సూచించారు. డ్రగ్స్, ఎంజాయ్ తదితర మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలను వివరించారు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న క్రమంలో సైబర్ నేరాలు ఎక్కువయ్యాయని, వీటి విషయంలో మరింత జాగరుకతతో ఉండాలని సూచించారు. డిజిటల్ అరెస్ట్ అనే పేరుతో సైబర్ నేరగాళ్ల కొత్త పందా ఎంచుకున్నారని, ఫోన్ల ద్వారా ఎటువంటి బెదిరింపులు వచ్చిన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని కోరారు. అలాగే రోడ్డు ప్రమాదాలు కూడా రోజురోజుకీ ఎక్కువ అవుతున్నాయని, ప్రయాణించే సమయంలో ఎటువంటి ఏమరపాటు ఉండకుండా జాగ్రత్త వహించాలన్నారు. తమ దృష్టికి వచ్చిన చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, అసాంఘిక కార్యక్రమాలను వెంటనే తమ దృష్టికి నేరాలు జరగకుండా నియంత్రించే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ సదస్సులో సిసిఎస్ ఇన్స్పెక్టర్ సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## తరుణవాయిలో సిమెంట్ రోడ్డు పనులు



**సంగం నవంబర్ 22 ప్రభా తవార్త** సంగం మండలంలోని తరుణవాయి ,ఎఎన్ కండ్రిక గ్రా మంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారా యణరెడ్డి సహ కారంతో ఎన్ఆర్ జిఎస్ పథకం కింద 6లక్షల రూపాయాలతో సిమెంట్‌రోడ్డు పనులు ముమ్మరం గా జరుగుతున్నాయి. ఈ పనులను 9 క్లస్టర్ ఇన్‌చార్జి బాణా శ్రీనివాసులురెడ్డి .లగడపాటి రామలక్ష్మమ్మ,మండల పార్టీ అద్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాస్ యా దవ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మంత్రి ఆనం రామనారా యణరెడ్డికి ప్రత్యేకంగా ధన్య వాదాలు తెలియజేశారు. మండల ఎస్‌సిసెల్ అద్యక్షులు ఉక్కాల శ్రీనివాసులు, మాలేపాటి పద్మావతమ్మ, కామిరెడ్డి ఆదిశేషయ్య,కర్నాటి రమణమ్మ, పంచాయితారాజ్ డిఇ, పంచాయితీ రాజ్ ఏఇ రామయ్య, ఇంజ నీరింగ్ అసిస్టెంట్ భవ్యశ్రీ, ఎన్ఆర్‌జిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ పెంచల ప్రసాద్, ఎన్‌కండ్రిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు స్థలాలను కొని మోసపోవద్దు

### - వక్ఫ్ ఇన్స్పెక్టర్ ఖుదావన్ హెచ్చరిక

**నెల్లూరు అర్బన్, నవంబర్ 22, ప్రభాతవార్త** కోవూరు మండలం, గ్రామముస్తవ్ బీడీ కలనీ గల తక్య సున్ని పీర్ల చావిడికి సంబంధించిన సర్వే నెంబర్లు 1154/1ఎ లో 10.12 సెంట్లు ,1154/2ఎ లో 2.50 సెంట్లు , 1154/3ఎ లో 0.17 సెంట్లు వక్ఫ్ బోర్డు స్థలమును కొంతమంది మధ్యవర్తులు మాయ మాటలకూ అమాయక ప్రజలు కొని మోసపోద్దని నెల్లూరు జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ షేక్ ఖుదావన్ హెచ్చరిక జారి చేశారు. వక్ఫ్ యాక్ట్ 1995 యు/ఎస్ క్రింద ఎవరైతే ఆక్రమణ దారులు ఉన్నారో వారికీ నోటీసులు కూడా జారీ చేయడం జరిగిందని అతి త్వరలో పై స్థలాలను జిల్లా వక్ఫ్ బోర్డు అధికారులు స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

## సాంఘిక రుగ్మతల నివారణపై అవగాహనా సదస్సు






**ఆత్మకూరు,నవంబర్22ప్రభాతవార్త:** సాంఘిక రుగ్మతుల నివారణ అనే అంశంపై శుక్రవారం ఆత్మకూరులో పోలీసులు అవగాహనా సదస్సును నిర్వహించారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు డియస్పీ కె.వేణుగోపాల్, సిఐ జి.గంగాధర్‌ల ఆధ్వర్యంలో పట్టణంలోని రవితేజ కళ్యాణమండపంలో అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా డియస్పీ వేణుగోపాల్ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిసలై అది ఆ వ్యక్తి కుటుంబంపై , సమాజంపై ప్రభావం చూపుతుందన్నారు. గుట్కా, మట్కా, గంజాయి, జూదం, బెట్టింగ్, అన్‌లైన్ వ్యవహారాలు, మత్తు పదార్థాలు సేవించడం తదితర చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని అలా బానిసలయితే అది మీ జీవితంపై ప్రభావం చూపుతూ కుటుంబ వ్యవస్థను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. దాని ద్వారా సమాజంపై కూడా చెడు ప్రభావం కలుగుతుందని వీటిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎస్ఐ జిలానీ, పట్టణ ప్రజలు, ఆటో వర్కర్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంకా పెన్షన్ 3 నెలల్లో ఎప్పుడైనా తీసుకోవచ్చు

**నెల్లూరు అర్బన్, నవంబర్ 22, ప్రభాతవార్త** జిల్లాలోని పెన్షన్ దారులకు పెన్షన్ పంపినను సరళితరం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంగా నిర్ణయం తీసుకుంది. సామాజిక పెన్షన్ దారులకు శుభవార్త అందిం చింది మొదటి నెల, పెన్షన్ తీసుకోకపోయినా రెండో నెల,పెన్షన్ మొత్తాన్ని కలిపి తీసుకునే విధంగా ఒకవేళ రెండో నెల కూడా తీసుకోకపోతే మూడు నెలలది మొత్తం ఒకేసారి తీసుకునే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది వరుసగా మూడు నెలల పెన్షన్ తీసుకోకపోతే వారిని శాశ్వత వలసదారులుగా గుర్తించి ఆ పెన్షన్ నిలు పు వేయడం జరుగుతుందని వారు తిరిగి యధా స్థానానికి వచ్చిన తర్వాత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకుంటే వారికి తిరిగి ఫంక్షన్ అందించడం జరుగుతుందని తెలియజేశారు. వృద్ధాప్య పెన్షన్ తీసుకుంటున్న కుటుంబ యజమాని మరణించిన అతని భార్యకు తర్వాత వితంతు పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని ప్రభుత్వం ,అధికారిక ఉత్తర్వులు జారీ చేయడమైనది.

## ఆత్మరామస్వామి వారికి 3.97 ఏకరాలు బహుకరణ



**సంగం నవంబర్ 22 ప్రభాతవార్త** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీఆత్మారామస్వామి వారి ఆలయానికి బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన దొడ్ల పద్మనాభరెడ్డి 3.97 ఏకరాలు గ్రామ పెద్దల సమక్షంలో స్వామి వారికి సమర్పించారు.ఈ సందర్భంగా దాత దొడ్ల పద్మనాభరెడ్డిని జిల్లా దేవాదాయశాఖ ఏసి కోవూరు జనార్ధన్‌రెడ్డి, ఇఒ ప్రసాద్‌రెడ్డి సమక్షంలో శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించారు.ఈ సందర్భంగా పద్మనాభరెడ్డి కుటుంబసభ్యుల పేరుతో స్వామి వారి వద్ద పూజలు నిర్వహించి ఆయనకు ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఇఒ చిట్టిబాబు,గ్రామ పెద్దలు మెట్టు విజయకృష్ణారెడ్డి, మెట్టు నరేష్‌రెడ్డి, మెట్టు గోపిరెడ్డి, బండాహరికిషోర్‌రెడ్డి, కాటంరెడ్డి నాగిరెడ్డి, దేగ వెంకటేశ్వర్లు, యాళ్ళ గోపాల్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య, నాగిశెట్టి హాజరత్తయ్య, పులగం జనార్ధన్‌రెడ్డి, అర్చకులు వేదిగిరి సత్యనారాయణ చార్యులు, చెంబేటి రామూర్తి తదితరులున్నారు.

## సాఫ్ట్‌స్కిల్స్‌లో సత్తా చాటిన నారాయణ విద్యార్థులు





**నెల్లూరు,నవంబరు22 ప్రభాతవార్త-విద్య** తమ విద్యాసంస్థల్లోన్ని అన్నీ పాఠశాలల్లోని విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్ విభాగం నిర్వహించిన మాస్టర్ ఒరాటర్ పోటీల్లో వారు సత్తా చాటటం సంతోషంగా ఉందని నారాయణ పాఠశాలల ఏజిఎం రవివర్మ తెలిపారు. శుక్రవారం నగరంలోని స్థానిక నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన మాస్టర్ ఒరాటర్ కాంటెస్ట్ పోటీల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వల గావించి కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎజిఎం మాట్లాడుతు జిల్లాలోని నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ 23 బ్రాంచ్‌ల్లో అకడమిక్‌తోపాటూ కమ్యునికేషన్,పబ్లిక్‌స్పీకింగ్,లీడర్ షిప్ ప్రోగ్రాంస్‌పై పోటీలు నిర్వహించటం జరిగిందని, ఈ ప్రోగ్రామ్స్‌లో 1నుండి 9వ తరగతి వరకు చదివే 180 మందికి పైగా విద్యార్థులు వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచారన్నారు. నేడునిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులను ప్రోత్సహించి ప్రతిభా పురస్కారాలను అందించటం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో విద్యార్థులకు స్కిల్స్ డెవలెప్ మెంట్ కోసం ఇటువంటి కార్య క్రమాల నిర్వహణ ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎజిఎం, డిజిఎంలు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.